Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 105

పేజీలు - 8 వెల- రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

శుక్రవారం 06, అక్టోబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## నిరంతర విద్యుత్ మా నినాదం



2లో..

## రైతు సంక్షేమం మాటల్లో కాదు

# చేతల్లో చూపాలి



- తెలంగాణలో ఆ కలను సాకారం చేసిన నేత కెసిఆర్
- మోడీ మాటలతో రైతులను మోసం చేశారు
- రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న హామీ ఏదీ
- విజయ డెయిరీ కార్యక్రమంలో మంత్రి కెటిఆర్ విమర్శలు

రంగారెడ్డి,అక్టోబర్5 : రైతు ఆదాయం డబుల్ కావాలంటే నోటి మాటలతో ఊకదంపుడు ఉపన్యాసాలతో కాదని ప్రధాని నరేంద్ర మోదీపై రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న మోడీ హామీలు ఏమయ్యాయని అన్నారు. రైతుకు ధీమా ఇచ్చి సరైన ఆలోచన, విధానాలు అమలు చేసినప్పుడే రైతు ఆదాయం డబుల్ అవుతుందన్నారు. అందుకే సీఎం కేసీఆర్ పాడిని ప్రోత్సహిస్తున్నారు. పంటను ప్రోత్సహిస్తున్నారు. మినీ డెయిరీలను పెద్ద ఎత్తున ఎంకరేజ్ చేస్తున్నాం అని మంత్రి కేటీఆర్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని రావిర్యాల వద్ద దేశంలోనే అత్యాధునిక, ఆటోమేషన్ ప్రాసెసింగ్ టెక్నాలజీతో నిర్మించిన విజయ మెగా డెయిరీని మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ మెగా డెయిరీని 40 ఎకరాల విస్తీర్ణంలో రూ. 250 కోట్లతో నిర్మించారు. రోజుకు లక్ష లీటర్ల టెట్రా బిక్ పాల ఉత్పత్తి చేసేలా మిషనరీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో పాడి మిగతా 2లో..



## వైద్యవిద్యలో తెలంగాణ విప్లవం సాధించింది

- కెసిఆర్ ఎన్డీయేలో చేరుతానన్నారా..!
- మరి జగన్ కేసుల మాఫీ కోసం కలుస్తున్నారా?
- మంత్రి హరీష్ రావు వ్యాఖ్యల దుమారం
- సిద్దిపేటలో వేయి పడకల ఆస్పత్రి ప్రారంభోత్సవంలో మంత్రి

సిద్దిపేట,అక్టోబర్5 : తెలంగాణ సీఎం కేసీఆర్ ఢిల్లీ వచ్చినప్పుడు తనతో ఎన్డీఏలో చేరేందుకు ఆసక్తి చూపించారని ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదమని మంత్రి హరీష్ రావు అన్నారు. కేటీఆర్‌ను సీఎం ను చేసేందుకు సహకరించాలని కోరారని ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై హరీష్ రావు పరోక్షంగా స్పందించారు. కేసీఆర్ ఎప్పుడు ఢిల్లీకి వచ్చినా ప్రాజెక్టుల గురించి ..నిధుల గురించి అడుగుతారని.. అదే ఏపీ సీఎం జగన్ వస్తే.. సీబీఐ కేసుల గురించే మాట్లాడతారని పార్లమెంట్‌లోనే చెప్పారరి హరీష్ రావు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఇదిలావుంటే సిద్దిపేటలో సిద్దిపేటలో మెడికల్ కాలేజీలకు అనుబంధంగా నూతనంగా నిర్మించిన 1000 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. 175 సీట్లు సిద్దిపేట మెడికల్ కళాశాలలో అడ్మిషన్లు పొందుతారని, ఇందులో 25శాతం అంటే 25 సీట్లు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి చదువుతారని, తెలంగాణ అభివృద్ధి ఏంటో అర్థం అవుతుందని ప్రశంసించారు.స్టాఫ్ నర్స్ ల పేరు మారుస్తూ నర్సింగ్ డాక్టర్ గా పిలుస్తూ ఉత్తర్వులు మిగతా 2లో..

## మరోమారు ఐటి దాడుల కలకలం

- మరోమారు ఐటి దాడుల కలకలం
- హైదరాబాద్, చెన్నైలో ఏకకాలంలో సోదాలు
- వంద బృందాలతో ఫైనాన్స్,చిట్‌ఫండ్స్‌లపై దాడి

2లో..

## ఎక్కడా లేనివిధంగా పేద ప్రజలు డబుల్ బెడ్ రూంలు

- విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

2లో..



## దర్యాప్తు సంస్థలు టైమ్ వేస్ట్ చేస్తున్నాయి

- ఢిల్లీ లిక్కర్ కేసు తప్పుడు కేసు
- తప్పుడు కేసులతో దేశం అభివృద్ధి చెందదు
- ఢిల్లీ సీఎం ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్



న్యూఢిల్లీ,అక్టోబర్5 : ఢిల్లీ లిక్కర్ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్)కి చెందిన ఎంపీ సంజయ్ సింగ్‌ని ఈడీ అరెస్ట్ చేసింది. తాజాగా ఈ రోజు ఆయనకు కోర్టు అక్టోబర్ 10 వర కు 5 రోజుల పాటు ఈడీ కస్టడీకి అప్పగించింది. ఈ కేసులో అంతకుముందు ఢిల్లీ మంత్రి సత్యేందర్ జైన్‌తో పాటు ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియాను అరెస్ట్ చేసింది. ప్రస్తుతం వీరిద్దరు జైలులో ఉన్నారు. బుధవారం రోజు ఎంపీ సంజయ్ సింగ్ ఇంటిలో 10 గంటల పాటు ఈడీ విచారించిన తర్వాత ఆయన్ను అరెస్ట్ చేసింది. చావడానికైనా సిద్ధంగా ఉన్నాను కానీ భయపడను.. ప్రధాని నరేంద్రమోడీ, అదానీ అవినీతి గురించి నిరంతరం మాట్లాడుతాను, అదానీ అవినీతి గురించి ఇప్పటి వరకు ఈడీకి చాలా ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదని అరెస్ట్ తర్వాత విడుదల చేసిన వీడియోలో సంజయ్ సింగ్ ఆరోపించారు. ఆప్ పార్టీని దెబ్బతీయడానికే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈడీలతో దాడులు చేయిస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ప్రతిపక్ష ఇండియా కూటమిని చూసి ప్రధాని మోడీ మిగతా 2లో..

## ఆత్మగౌరవ లోగిళ్లు... డబుల్ బెడ్ రూం ఇండ్లు!

- అభివృద్ధి, ప్రజా సంక్షేమం ప్రభుత్వానికి రెండు కండ్లు!!



ధర్మపురి అక్టోబర్ 05 (రామ కిష్టయ్య సంగన భట్ల) పేదలు ఆత్మ గౌరవం తో డబుల్ బెడ్ ఇండ్లలో జీవించాలన్నది సీఎం కేసిఆర్ లక్ష్యమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ధర్మపురి పట్టణం లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 130.80 లక్షల వ్యయంతో నిర్మించిన 20 డబుల్ బెడ్ రూం ఇండ్లను గురువారం ప్రారంభించి, లబ్ధిదారులకు అంద జేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గూడు లేని నిరుపేదలకు సకల సౌకర్యాల తో కూడిన డబుల్ బెడ్ రూం ఇండ్ల లో ఆత్మ గౌరవంతో జీవించాలన్నది రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్వప్నమని మంత్రి తెలిపారు.ధర్మపురి పట్టణ కేంద్రంలో 30 లక్షల తో నిర్మించిన శారదా మహిళ భవనం ప్రారంభించి, నాక్ సెంటర్ లో కుట్టు మిషన్ లు అందజేశారు. ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో సొసైటీ నిధులు 39 లక్షలతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల గోదాం ను ప్రారంభించి, అనంతరం తిమ్మాపూర్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 20 లక్షల గ్రామ పంచాయతీ భవనం, 5 లక్షల తో ఎస్సీ కుల సంఘ భవనం, మిగతా 2లో..

## ఉప్పల్ స్టేడియంలో నేటినుంచి ప్రపంచకప్ క్రికెట్ మ్యాచ్‌లు



2లో..

## గ్రామాల అభివృద్దిలో రాష్ట్రం ముందంజ

- అనేక కార్యక్రమాలతో పల్లెల్లో పచ్చదనం
- మంత్రి జగదీశ్ రెడ్డి వెల్లడి



3లో..

## విజయ డెయిరీ మరింత పురోగతి

- రైతులకు 350 కోట్ల బకాయిల చెల్లింపు
- రావిర్యాల కొత్త ప్లాంట్‌కు మంత్రుల ప్రారంభోత్సవం
- అభివృద్ధి చేస్తున్నామన్న కెటిఆర్

3లో..

## వరదలతో సిక్కిం కకావికలం

వరదలతో సిక్కిం అతలాకుతలం..స్తంభించిన జనజీవనం..

జలదిగ్బంధంలో వేలాది మంది!



సిక్కిం,అక్టోబర్5 : ఆకస్మిక వరదలతో సిక్కిం కకావికలమైంది. వరద ప్రభావానికి తీవ్రంగా గురైన నాలుగు జిల్లాల్లో జనజీవనం స్తంభించింది. ఇప్పటివరకు 14మంది మృత్యువాతపడగా.. మరో 16మంది గాయపడ్డారు. గల్లంతైన 102మంది కోసం సహాయక బృందాలు గాలిస్తున్నాయి. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సిక్కిం సీఎం తమాంగ్.. వరద బీభత్సాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబాలను అన్నివిధాలా ఆదుకుటుందని హామీ ఇచ్చారు. ఆకస్మిక వరదలు సిక్కింలో బీభత్సం సృష్టించాయి. నాలుగు జిల్లాలపై వరదల ప్రభావం తీవ్రంగా పడింది. 22మంది జవాన్లు సహా 102మంది గల్లంతయ్యారు. ఇప్పటివరకు పాక్యోంగ్ జిల్లాలో ఏడుగురు, మంగన్‌లో నలుగురు, గ్యాంగ్‌టక్‌లో ముగ్గురు చనిపోయారు. మరో 26మంది గాయపడ్డారు. గల్లంతైన 102 మందిలో పాక్యోంగ్ జిల్లాలోనే 22మంది సైనికులు సహా 59 మంది, గ్యాంగ్‌టక్‌లో 22 మంది, మంగన్‌లో 16 మంది, ఐదుగురు నామ్‌చీ జిల్లాకు చెందినవారు. ఉత్తర సిక్కింలోని లోనక్ సరస్సు ప్రాంతంలో మంగళవారం రాత్రి కురిసిన కుండపోత వర్షానికి ఆకస్మిక వరదలు పోటెత్తాయి. తీస్తా నది బేసిన్ పరివాహ ప్రాంతాలను వరదలు ముంచెత్తాయి. 22వేల మందిపై వరదలు ప్రభావం చూపగా.. 2వేల మందిని సహాయక బృందాలు కాపాడినట్లు సిక్కిం విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. వరదల్లో గల్లంతైన 22 మంది సైనికుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు జరుగుతున్నట్లు మిగతా 2లో..

## చట్టసభ సభ్యులు అవినీతికి పాల్పడితే విచారణ నుంచి రక్షణ..

- శిక్షణ కొనసాగించే అంశాన్ని పరిశీలించాల్సి ఉంది
- ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ వెల్లడి



న్యూఢిల్లీ,అక్టోబర్5 : చట్టసభల సభ్యుల చర్యలు నేరపూరితమైనప్పటికీ.. వారికి రక్షణ కొనసాగించే అంశాన్ని పరిశీలించాల్సి ఉందని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తెలిపింది. ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రశ్నలు అడిగేందుకు, ఓటు వేసేందుకు లంచం తీసుకున్నప్పుడు విచారణ మిగతా 2లో..

## ప్రజానాడి




## తెలంగాణలో కాంగ్రెస్ దూకుడు

### మరోమారు ప్రచారానికి రాహుల్



హైదరాబాద్,అక్టోబర్5 : ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ దూకుడు పెంచింది. తాజాగా మరోసారి కాంగ్రెస్ అగ్ర నేత, ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి తెలంగాణలో ప్రాచారనికి రారున్నారు. తెలంగాణలో వచ్చే రెండు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున జాతీయ పార్టీల అగ్ర నేతల పర్యటనలు కొనసాగుతున్నాయి. ప్రతి వారం అగ్ర నేతల సభలు, కార్యక్రమాలు ఉండేలా రాష్ట్ర విభాగాలు ప్రణాళిక చేసుకుంటున్నాయి. ఈ మధ్యే ప్రధాని మోదీ, అమిత్ షా, సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ ఇలా అగ్ర నేతల రాకతో తెలంగాణ రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. అక్టోబరు నెల రెండో వారంలో తెలంగాణ పర్యటనకు రానున్నారు. మొత్తం మూడు రోజులపాటు రాహుల్ గాంధీ తెలంగాణలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది. రాహుల్ పర్యటనకు తెలంగాణ కాంగ్రెస్ అగ్ర నేతలు కార్యక్రమాలు రెడీ చేస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇచ్చామని ప్రజల్లోకి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ ఈసారి ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణలో అధికారాన్ని దక్కించుకోవాలని ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. కొద్ది వారాల క్రితమే హైదరాబాద్‌లో సీడబ్ల్యూసీ సమావేశం, కాంగ్రెస్ విజయభేరి పేర్లతో భారీ సభలు కూడా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో జరిగిన ఈ సభలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీ హామీలను ప్రకటించింది. అధికారంలోకి వచ్చేది తామేనని.. ఆ వెంటనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. తుక్కుగూడ సభ కాంగ్రెస్ శ్రేణుల్లో బాగా ఉత్సాహం నింపింది.

## కేసీఆర్ చీకట్లోకి వెళ్లిపోయారు..

### టీపీపీఎస్సి అంగంట్లో అమ్మకానికి పెట్టిన సరకుగా మారింది

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్5 : తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ 15 రోజులుగా చీకట్లోకి వెళ్ళిపోయారు అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ పాలన చూస్తే తెలంగాణ ఎందుకు వచ్చిందని బాధగా అనిపిస్తుంది.. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అంగంట్లో అమ్మకానికి పెట్టిన సరకుగా మారింది.. రాష్ట్రంలో భార్యాభర్తలు కలిసి సంసారం చేయలేకపోతున్నారు.. కేసీఆర్ కి నైతికత ఉంటే సీఎం పదవి నుండి తప్పుకోవాలి అని ఆయన డిమాండ్ చేశారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల ఫ్రెండ్లీ ప్రభుత్వంగా ఉంటుంది.. మెగా డీఏఎస్సీ కోసం విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటులో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల పాత్ర గొప్పది అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ఉద్యమకారులను వివక్షకు గురిచేయడమే లక్ష్యంగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారు.. బిస్వాల్ కమిటీ నివేదిక ప్రకారం 1.90 లక్షల ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయి.. కేవలం 5 శాతం ఐఆర్ నిర్ణయాన్ని ప్రభుత్వం పున:పరిశీలించాలి అని ఆయన చెప్పారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 20 శాతం ఐఆర్ ప్రకటించాలి అన్నారు. ఉద్యోగులకు రావాల్సిన మూడు పెండింగ్ డీఏలు వెంటనే చెల్లించాలి.. కాంగ్రెస్ ప్రభుత్వంలో జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ ఉంటుంది అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే.. ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది అని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ పాలన నుంచి విముక్తి పొందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆయన అన్నారు.

## రేవంత్ రెడ్డి గాడ్సేలాంటి వాడు

### గెలిచాక బిజెపిలో చేరడం ఖాయం: కెటిఆర్



హైదరాబాద్,అక్టోబర్5 : టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిపై మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి గాడ్సే లాండోని.. ఎన్నికల తరువాత గెలిచిన కొంత మంది ఎమ్మెల్యేలతో బీజేపీలో చేరుతారంటూ వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్ ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ నాయకులు రాష్ట్రంలో సరిగ్గా కరెంట్ సరఫరా కావట్లేదని మాట్లాడుతున్నారని.. రేవంత్ రెడ్డికి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి సవాలు విసురుతున్న రాష్ట్రంలో ఎక్కడైనా కరెంట్ తీగలు పట్టుకుంటే తెలుస్తుంది కరెంట్ సరఫరా అవుతుందో లేదో అని అన్నారు. కేంద్రంలో ఉన్న బీజేపీ నీటి వాట తేల్చారని.. కాంగ్రెస్ ఏమో ప్రాజెక్టల మీద కేసులు వేస్తారన్నారు. ఆర్ఎస్ఎస్ భావాలున్న రేవంత్ రెడ్డిని పీసీసీ అధ్యక్షుడిని చేస్తే ముస్లింలు, క్రిస్టియన్‌లు ఎలా నమ్ముతారని మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి కేటీఆర్ పర్యటించారు. కొల్లూరులో నిర్మించిన మున్సిపల్ కార్యాలయ భవనం, డబుల్ బెడ్ రూం ఇండ్లను మంత్రి మహేందర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. అనంతరం షాద్‌నగర్‌లో 1700 డబుల్ బెడ్రూం ఇండ్లను ప్రారంభించి, లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేశారు. బంజారా భవన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం షాద్‌నగర్ మార్కెట్ యార్డులో జరిగే సభలో పాల్గొన్నారు.

## మంత్రి కొప్పుల సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు



జగిత్యాల,అక్టోబర్5 : బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతు న్నాయి. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు వురు నాయకులు, కార్యకర్తలు గురువారం సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులా బీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బుర్ర సాయి కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి 30 మంది కార్యకర్తలు మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిసగోని శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు బుర్ర విజయ్, మడ్డి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ

### అనేక కార్యక్రమాలతో పల్లెల్లో పచ్చదనం

### మంత్రి జగదీశ్ రెడ్డి వెల్లడి



నల్లగొండ,అక్టోబర్5 : తెలంగాణ రాష్ట్రం వచ్చాక.. సీఎం కేసీఆర్ హయాంలోనే గ్రామాలు సర్వాంగ సుందరంగా అభివృద్ధి చెందాయని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో తెలంగాణ నంబర్ వన్ అన్నారు. చెరువుల పునరుద్దరణ, పారిశుద్ధ్యం వంటి కార్యక్రమాలతో గ్రామాలు పచ్చగా ఉన్నాయని అన్నారు. జిల్లాలోని పెన్‌పహాడ్ మండలం చీదెళ్ల గ్రామంలో పర్యటించిన మంత్రి గ్రామంలో నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్ ను ప్రారంభించారు. అనంతరం రైతులు తమ ఉత్పత్తులను నిలవ చేసుకోవడానికి వీలుగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో 10 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించనున్న గోడౌన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం దేశంలోనే ముందు వరుసలో ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నేడు గ్రామాలు అభివృద్ధి చెందాయంటే సీఎం కేసీఆర్ చొరవతోనేనని తెలిపారు. కాళేశ్వరం తొలి ఫలితం అందుకుంది పెన్ పహాడ్ మండలమేనని పేర్కొన్నారు. 2014 కు ముందు బీడు భూములుగా ఉన్న గ్రామాలు, తండాలను వందలాది కిలో మీటర్ల నుంచి గోదావరి జలాలను తెచ్చి సస్యశ్యామలం చేసింది బీఆర్ఎస్ పార్టీ అని స్పష్టం చేశారు. తండాలను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశామని, ఇప్పుడు కొత్త పంచాయతీ భవనాన్ని కూడా నిర్మిస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ రాకముందు, తెలంగాణ వచ్చాక గ్రామాలన్నీ ఎలా అభివృద్ధి చెందాయో పరిశీలించాలన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనిత, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగంధర్, సర్పంచ్ సీతారాంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెన్న సీతారామ్ రెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కీర్తి వెంకట్రావు , రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ గుర్రం అమృతా రెడ్డి. మిరియాల వెంకటేశ్వర్లు, తూముల ఇంద్రసేనారావు పాల్గొన్నారు.

### సీఎం కేసీఆర్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

### విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి

నల్లగొండ,అక్టోబర్5 : తెలంగాణ రాష్ట్రం వచ్చాక.. సీఎం కేసీఆర్ హయాంలోనే గ్రామాలు సర్వాంగ సుందరంగా అభివృద్ధి చెందాయని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలోని పెన్‌పహాడ్ మండలం చీదెళ్ల గ్రామంలో పర్యటించిన మంత్రి గ్రామంలో నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్ ను ప్రారంభించారు. అనంతరం రైతులు తమ ఉత్పత్తులను నిలవ చేసుకోవడానికి వీలుగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో 10 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించనున్న గోడౌన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం దేశంలోనే ముందు వరుసలో ఉందన్నారు.

# నిరంతర విద్యుత్ మా నినాదం

- అదే నినాదంతో రేపటి ఎన్నికల్లో నిలదీస్తాం
- విపక్ష బిజెపి, కాంగ్రెస్ పార్టీలు సమాధానం చెప్పాలి
- మంత్రి వేముల ప్రశాంతరెడ్డి సవాల్



నిజామాబాద్,అక్టోబర్5 : రాబోయే ఎన్నికల్లో తాము కరెంట్ గురించే ప్రధానంగా ప్రస్తావిస్తామని, దీనిపై కాంగ్రెస్, బిజెపిలు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉండాలని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సవాల్ చేశారు. బిజెపి,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో విద్యుత్ సరఫరా తెలంగాణలో ఇస్తున్న నిరంతర విద్యుత్ పై చర్చకు రావాలన్నారు. కరెంట్ గురించి మాట్లాడ డానికి కాంగ్రెస్ నాయకులకు సిగ్గు ఉండాలని ధ్వజమెత్తారు. దేశంలో రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని మంత్రి స్పష్టం చేశారు. రరెండు సార్లు కేసీఆర్‌ను ఆశీర్వదించి, ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రాన్ని నడుపమని అవకాశం ఇచ్చారని తెలిపారు. మళ్లీ ఎలక్షన్లు వస్తున్నాయి. ఈ తొమ్మిదిన రేండ్లలో ఏం చేశామో.. మళ్లా ఎందుకు ఓటేయాలని కోరుతున్నామో.. చెప్పడానికి వచ్చాం. మేం చేసింది, చెప్పింది నిజమైతే క ఓట్లు వేయండి. ఒక వేళ మేం చెప్పింది తప్పయితే ఓట్లు వేయకండని ఆయన అన్నారు. తాము చేసినవే చెబుతున్నామని, చెప్పినవాటికన్నా ఓ రెండు ఎక్కువే చేశామని అన్నారు. బిజెపి నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 2014లో కరెంట్, తాగు, సాగునీటి పరిస్థితి ఎట్ల ఉండే. ఇప్పుడు ఎట్ల ఉందో ఆలోచించాలని అన్నారు. .2014కు ముందు ఎలా ఉంటే ఇప్పుడు ఎలా ఉందో ప్రజలు గుర్తించాలని అన్నారు. కొత్త జల్లాలు ఏర్పడ్డ తరవాత మన కలెక్టరేట్లు ఉన్నట్లు.. ఇతర రాష్ట్రాల్లో సెక్రటేరియట్లు కూడా లేవని వేముల తెలిపారు. 2014కు ముందు తాగునీటి కోసం ఎన్నో ఇబ్బందులు ఉండేవని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ రాకముందు ఎండాకాలం వచ్చిందంటే ఎక్కడపడితే అక్కడ కుండలు, బిందెలతో ధర్నాలు జరిగేవని అన్నారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నాం. పదేండ్ల కింద 10 గంటలు కరెంట్ పోతే అడిగినోళ్లు లేరు. ఇప్పుడు 10 నిమిషాలు కరెంట్ పోతే ఆగమైపోతున్నారు. 28 రాష్ట్రాల్లో రైతులకు 24 గంటలు ఉచితంగా కరెంట్ ఇవ్వడం లేదు. కేవలం కేసీఆర్ మాత్రమే ఉచిత కరెంట్ ఇస్తున్నారు. ఎక్కడ ఉన్నది కరెంట్ మాకు కనబడుతలేదు అని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. ఏ ఊరికి పోతరో పోండి. ఏ ట్రెంకు పోతరో పోండి. వరుసగా నిలబడి గట్టిగా కరెంట్ తీగలను పట్టుకోండి.. కరెంట్ వస్తుందో లేదో తేలిపోతుందన్నారు. రోజుకు 6 గంటల కరెంటని చెప్పి.. ఏనాడూ ఆరు గంటలు ఇవ్వలేదు. మూడు గంటలు ఒకసారి, మరోసారి మూడు గంటల కరెంట్ ఇచ్చేవారు. ఎరువులు, విత్తనాల కోసం పోలీసు స్టేషన్లు, దుకాణాల ముందు చెప్పుల లైన్లు దర్శనమిచ్చేవి. ఇవాళ కడుపు నిండా కరెంట్ ఇస్తున్నారు కేసీఆర్. ఇదే ప్రధాన అంశంగా ప్రజలను ఓట్లు అడుగతామని అన్నారు.

# మరోమారు ఐటి దాడుల కలకలం

### మరోమారు ఐటి దాడుల కలకలం

### హైదరాబాద్, చెన్నైలలో ఏకకాలంలో సోదాలు

### వంద బృందాలతో ఫైనాన్స్,చిట్‌ఫండ్స్‌లపై దాడి

హైదరాబాద్,అక్టోబర్5 : ఐటి సోదాలు మరోమారు కలకలం రేపాయి. గురువారం హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఐటీ సోదాలు కొనసాగాయి. హైదరాబాద్, చెన్నై నగరాల్లో ఇన్‌కం ట్యాక్స్ సోదాలు చర్చనీయాంశంగా మారాయి. భారీ స్థాయిలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏకంగా 100 బృందాలు నగరంలోని చాలా ప్రాంతాల్లో దాడులు చేస్తున్నాయి. అక్టోబర్ 5వ తేదీ గురువారం ఉదయం నుంచి ఈ సోదాలు జరుగుతున్నాయి. పలు చిట్ ఫండ్స్ కంపెనీల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. జీవన్ శక్తి, ఈకామ్ సంస్థల్లోనూ దాడులు జరుగుతున్నాయి. ఉదయం 6 గంటల నుంచి ఏకకాలంలో 100 బృందాలతో సోదాలు చేపట్టారు. చిట్ ఫండ్స్, ఫైనాన్స్ కంపెనీలు టార్గెట్‌గా రైడ్స్ కొనసాగాయి. అమీర్‌పేట్, శంషాబాద్, కూకట్‌పల్లి, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌తో పాటు పలు ప్రాంతాల్లో రైడ్స్ కొనసాగాయి. అమీర్‌పేట్ పూజకృష్ణ చిట్ ఫండ్స్ సంస్థపై 20 బృందాలు తనిఖీలు నిర్వహించాయి. డైరెక్టర్స్ సోంపల్లి నాగరాజేశ్వరి, పూజలక్ష్మి, ఎండీ కృష్ణ ప్రసాద్ ఇళ్లపై కూడా ఐటీ సోదాలు కొనసాగాయి. శంషాబాద్‌లో చిట్ ఫండ్స్ సంస్థ యజమాని రఘువీర్ ఇంటిపై సోదాలు జరుగుతున్నాయి. కూకట్‌పల్లి ఇందు ఫార్చ్యూన్ విల్లాలో అరికపూడి కోటేశ్వరరావు ఇంట్లో అధికారులు సోదాలు నిర్వహించారు. చిట్‌ఫండ్స్, ఫైనాన్స్ సంస్థల్లో ఆదాయపన్ను చెల్లింపులో అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలతో సోదాలు సాగాయి. సోమేపల్లి నాగేశ్వరీ, కృష్ణ ప్రసాద్, పూజ కృష్ణ, రమేష్ నాయుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ సోదరుడు వజ్రనాథ్ తో పాటు, రఘువీర్, కోటేశ్వర్ రావు నివాసాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. తమిళనాడు, తెలంగాణలోని 100 చోట్ల ఏకకాలంలో ఆదాయపు పన్ను శాఖ అధికారులు సోదాలు చేపట్టాన్నారు. చెన్నై లోని జగత్ రక్షకన్ ఆఫీస్ తో పాటు పలు హోటల్స్, హాస్పిటల్స్ లోనూ తనిఖీలు జరుగుతున్నాయి. తమిళనాడులోని డీఎంకే ఎంపీ జగన్ రక్షకన్? ఇంట్లో ఐటీ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తం 40 ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నారు. గతంలోనూ హైదరాబాద్ భారీ స్థాయిలో ఐటీ సోదాలు జరిగిన సంగతి తెలిసిందే. మళ్లీ ఇప్పుడు ఇంత భారీ స్థాయిలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తుండటం మరోసారి చర్చనీయాంశంగా మారింది. గత జూన్ నెలలో హైదరాబాద్ లో ఐటీ భారీ కుంభకోణాన్ని బట్టబయలు చేసిన సంగతి తెలిసిందే. 40 కోట్ల రూపాయల స్కామ్ ను ఐటీ అధికారులు బయట పెట్టారు. 8 మంది ట్యాక్స్ కన్సల్టెంట్లు, రైల్వేలు, పోలీసు శాఖలకు చెందిన పలువురు ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు ఆనాడు గుర్తించారు.

# ఎక్కడా లేనివిధంగా పేద ప్రజలు డబుల్ బెడ్ రూంలు

### విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



హైదరాబాద్,అక్టోబర్5 : మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలలో అతి ముఖ్యమైన ఘట్టమైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమం ఈరోజు కాప్రా మండల పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో, కీసర మండల పరిధిలోని రాంపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కాప్రా మండల పరిధిలో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఉప్పల్ శాసనసభ్యులు బేతి సుభాష్ రెడ్డి స్థానిక కార్పొరేటర్లు, కీసర మండల పరిధిలో గల రాంపల్లిలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించడానికి మా ప్రియతమ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు చేపట్టిన ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమం మొదట్లో అవుతుందో కాదు అన్న అనుమానంతో ఉన్న ప్రజలకు నమ్మకం కలిగిస్తూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 1, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీకి శ్రీకారం చుట్టి కల సహకారం చేశారు అని ఆమె తెలిపారు. ఈ సందర్భంలోనే ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలోని జమ్మిగడ చర్లపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ సింగం తండా ఆదర్శ్ నగర్ రాంపల్లిలో ఇప్పటివరకు 2845 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లని పంపిణీ చేశామని ఈ ఒక్క రోజే 1500 పైగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను డ్రా ద్వారా పంపిణీ చేశామని ఆయన తెలిపారు. రాంపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులను వాళ్ళ అభిప్రాయం చెప్పమంటే చెప్పేది ఏం లేక ఏడుస్తూ తమ ఆనంద భాష్పాలను కారుస్తూ ప్రభుత్వానికి కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారని ఇంత గొప్ప కార్యక్రమం చేపట్టిన కేసీఆర్ మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నారని ఆయన తెలిపారు.

# ఉప్పల్ స్టేడియంలో నేటినుంచి ప్రపంచకప్ క్రికెట్ మ్యాచ్‌లు

### సుమారు 1000 మందితో కట్టుదిట్టమైన భద్రత

హైదరాబాద్,అక్టోబర్5 : హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో శుక్రవారం నుంచి ప్రపంచకప్ క్రికెట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ మ్యాచ్‌లో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు.. సుమారు 1000 మందితో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. స్టేడియానికి వచ్చే ప్రేక్షకులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ వివరించారు. ఉప్పల్ స్టేడియం లో రెండు వార్మప్ మ్యాచ్‌లను బీసీసీఐ , హెచ్‌సీఐ సహకారంతో విజయవంతంగా నిర్వహించినట్లు రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపారు. ఈసారి ప్రధాన మ్యాచ్‌లు జరగనున్నాయని.. అందుకు స్టేడియంలోకి వచ్చే ఎంట్రీ గేటు నుంచి వెళ్లే ఎగ్జిట్ గేటు వరకు అన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తామని చెప్పారు. అలాగే ప్రేక్షకుల పార్కింగ్ వేదికలపై నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. ఈ విషయాలపై వారం రోజుల క్రితం బీసీసీఐ ప్రతినిధులు, హెచ్‌సీఐ అధికారులతో చర్చలు జరిపినట్లు వివరించారు. అంతకు ముందు నిర్వహించిన ఐపీఎల్ మ్యాచ్‌లు సక్సెస్‌గా నిర్వహించిన అనుభవంతో అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయడం జరిగిందని సీపీ చౌహాన్ అన్నారు. ఆటగాళ్లు, ప్రేక్షకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని.. నిర్వహణ ఏవైనా లోపాలు ఉంటే వాటిని అధిగమించడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఈ స్టేడియంలో 40 వేల మంది ప్రేక్షకులు కూర్చునే సిట్టింగ్ సామర్థ్యం ఉందని వివరించారు. ప్రేక్షకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు :ప్రతి మ్యాచ్ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కాబోతుంది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ప్రేక్షకులు స్టేడియానికి వస్తారు. అధికారంగా గేట్లను 12 గంటలకే తెరుస్తారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ప్రేక్షకులు ఎక్కువ సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ముఖ్యంగా.. ఆ సమయంలో పటిష్ఠ భద్రత ఉంటుంది.పార్కింగ్ విషయంలో స్పష్టంగా ప్రతి ఒక్కరికీ సూచనలు, డైరెక్షన్‌లు ఇస్తాం.ఒక వ్యక్తి స్టేడియంలోకి ఎంట్రీ గేటు నుంచి వెళ్లిన తర్వాత నేరుగా తన స్టాండ్ ఏదైతే ఉందో అక్కడి వెళ్లాలి. ప్రేక్షకులు, పిచ్, ఆటగాళ్ల భద్రతను దృష్టిలో ఉంచుకొని అనవసర వస్తువులు స్టేడియం లోపలికి తీసుకొని వెళ్లకూడదు.కెమెరా, పండ్లు, అగ్గిపెట్టెలు, వాటర్ బాటిల్స్ వంటి అనవసర వస్తువులు స్టేడియంలోకి తీసుకువెళ్లకూడదు. అలాంటి వారిని లోపలికి అనుమతించరు.అందరినీ భద్రతా సిబ్బంది నిశితంగా పరిశీలించిన తర్వాతే లోపలికి పంపిస్తారు.స్టేడియంలో ఆట ముగిసిన తర్వాత ఎవరు గెలిచినా.. ఓడినా సంయమనం పాటించాలి.. గొడవ పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలుంటాయి.స్టేడియం చుట్టూ, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. కంట్రోల్ రూం ద్వారా ప్రతి ఒక్కరి కదలికపై పటిష్ఠ నిఘా ఉంటుంది.మ్యాచ్ ముగిసిన అనంతరం బయటకు వెళ్లేటప్పుడు హడావుడి చేయడం, నెట్టుకోవడం వంటివి చేయకూడదు.ప్రేక్షకులు ఏ గేటు నుంచి వచ్చారో ఆ గేటు నుంచే మళ్లీ బయటకు వెళ్లాలి.గేట్లు, గోడలు దూకడం వంటివి చేయకూడదు.. పోలీసుల నిఘా ప్రతిక్షణం ఉంటుంది.అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు, మహిళలను వేధించే వారి కోసం షీ టీంలు, క్రైమ్ టీంలు నిరంతరం సివిల్, యూనిఫాం డ్రెస్సెస్‌లో గస్తీ కాస్తూ ఉంటారు.

## వైద్యవిద్యలో తెలంగాణ విప్లవం

(మొదటిపేజీ తరువాయి)

జారీ చేశారు. గతంలో సిద్దిపేట మెడికల్ కాలేజ్ నుంచి మెరుగైన వైద్యం కోసం గాంధీ, ఉస్మానియా ఆసుపత్రికి పంపించేవారు కానీ ఇకపై నుండి ఇక్కడే సూపర్ స్పెషాలిటీ సేవలు అందుతాయని, నూతన క్యాన్సర్ బ్లాక్ నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేసుకోవడం జరిగింది. ఇకనుండి క్యాన్సర్ చికిత్స కూడా ఇక్కడే అందించబడుతుందని హరీష్ రావు పేర్కొన్నారు. ఈ ఆస్పత్రిలో 40 పడకల డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేశామని, 15 అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు అందులో 8 మార్జిలర్ ఆపరేషన్ థియేటర్లు నిర్మించుకున్నామని, 100 ఐసియు బెడ్ లు పూర్తి సామర్థ్యంతో సేవలు అందుబాటులోకి వస్తాయని ప్రైవేట్ కి దీటుగా వైద్య సేవలు అందిస్తామని వెల్లడించారు. 30 పడకలతో ఎమర్జెన్సీ వార్డు ఉంటుందని, 23 కోట్లతో 50 పడకల సూపర్ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ బ్లాకు ఏర్పాటు చేయబోతున్నామని, 875 మంది వైద్య విద్యార్థులు ఉంటారని హరీష్ రావు వివరించారు. 13 డిపార్ట్ మెంట్లలో పిజి కోర్సులు అందుబాటులో ఉన్నాయని, మరో 3 నూతన పిజి సీట్లు ఏర్పాటు చేశామని, ప్రతి ఏడాది 62 మంది పిజి విద్యార్థులకు కూడా చదివే అవకాశం ఉందన్నారు. సంపన్నుల పిల్లలే డాక్టర్ చదువు చదవాలన్న నానుడిని మారుస్తూ రైతులు, కూలీల పిల్లలు కూడా ఎంబిబిఎస్ చేసే అవకాశం ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చారని కొనియాడారు. నర్సింగ్, బి ఫార్మసీ కాలేజ్ లు సిద్దిపేట లో ఉన్నాయని, 280 మంది డాక్టర్లు 24 గంటలు వైద్య సేవలు అందిస్తారని, వీరితో పాటు మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేసుకున్న 150 మంది డాక్టర్లు కూడా సేవలు అందిస్తారని ప్రశంసించారు. ప్రాథమిక చికిత్స నుండి ప్రాణాంతక వ్యాధుల వరకు అన్ని వైద్య సేవలు అందించబడతాయని, ఒకప్పుడు మనం నీళ్లు చూడనోళ్లం..కానీ ఇప్పుడు కరువు కూడా తెలియడం లేదని హరీష్ రావు చెప్పారు. వైద్య వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం ఒక విప్లవం సృష్టించిందని మంత్రి హరీశ్ రావు అన్నారు. గుండెకు సంబంధించిన శస్త్రచికిత్సలు సిద్దిపేటలోనే చేసుకోవచ్చని చెప్పారు. రూ.15 కోట్లతో క్యాన్సర్ బ్లాక్‌కు శంకుస్థాపన చేశామన్నారు. దవాఖానలో 15 ఆపరేషన్ థియేటర్లున్నాయని చెప్పారు. నాలుగో ఫ్లోర్‌లో 100 ఐసీయూ బెడ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. 30 ఎమర్జెన్సీ బెడ్స్ ఉన్నాయన్నారు. ఇకపై వైద్య సేవలకు హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. సిద్దిపేటలో డయాలసిస్ బెడ్లు 40 పెంచుతున్నామని వెల్లడించారు. రూ.23 కోట్లతో సూపర్ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. అన్నిరకాల వ్యాధులకు సిద్దిపేటలో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. స్టాఫ్ నర్సులను నర్సింగ్ ఆఫీసర్ అని పిలిచేలా జీవో ఇచ్చామని వెల్లడించారు.

## ఆత్మగౌరవ లోగిళ్లు... డబుల్ బెడ్ రూం ఇండ్లు!

(మొదటిపేజీ తరువాయి)

38 లక్షల 42 వేల తో నిర్మించిన కో ఆపరేటివ్ భవనం శంకుస్థాపన ప్రారంభించి, బతుకమ్మ చీరలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. గ్రామం లో మాల సంఘం సభ్యులు మూకుమ్మడిగా పార్టీకి సంపూర్ణ మద్దతు తెలుపుతూ మంత్రి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరా రు. డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ చిట్టిబాబు, జెడ్పీటీసీ అరుణ, మార్కెట్ చైర్మన్ రాజేశ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ సత్తమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, మున్సిపల్ కమిషనర్ రమేశ్, తహసీల్దార్ కృష్ణ చైతన్య పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కును కేంద్రం అమ్మకానికి పెట్టింది

### కేంద్ర ప్రభుత్వంపై ఏచూరి కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,అక్టోబర్5 : విశాఖ ఉక్కు అప్పులను నష్టాలుగా చూపించి కేంద్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం అన్యాయం అంటూ సీతారాం ఏచూరి మండిపడ్డారు. వ్యవస్థను మొత్తం పెట్టుబడిదారుల చేతుల్లోకి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెడుతోంది అని ఆయన విమర్శలు గుప్పించారు. రైతు ఉద్యమం తరహాలో విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకాలపై వెనక్కి తగ్గడం ఖాయం.. స్టీల్ ప్లాంట్ ను కాపాడుకోవాలంటే మోడీని అధికారానికి దూరం చేయాలిసిందే.. నిరుద్యోగం, నిత్యావసరాల ధరలు పెరుగుతూ ఉంటే కేంద్రం మాత్రం తప్పుడు ప్రచారాలు చేసుకుంటోంది అని సీతారం ఏచూరి అన్నారు. ప్రచారాలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న మోడీ.. రైతుల రుణమాఫీకి మాత్రం ముందుకు రాదు అని సీతారం ఏచూరి అన్నారు. 2024లో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం కాపాడుకోవడానికి యుద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైంది.. ఇండియా కూటమి తరపున విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ బాధ్యతను మార్కిస్ట్ పార్టీ తీసుకుంటుంది అని ఆయన పేర్కొన్నారు. 28 భాగస్వామ్య పార్టీల మద్దతు కూడ గట్టి విశాఖ ఉక్కుకు పూర్వ వైభవం కోసం కృషి జరుగుతుంది.. రైతాంగం ఉద్యమం తరహాలో ఉక్కుపోరాటం నిరంతరాయంగా, దృఢంగా కొనసాగాలి.. ఇండియా కూటమి తరపున విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటంలో కీలకంగా వ్యవహరిస్తోంది.. విశాఖ ఉక్కు-మన హక్కు నినాదంతో పోరాటం కొనసాగించాలి అని సీతారం ఏచూరి చెప్పుకొచ్చారు.

# ఢిల్లీలో చక్రం తిప్పుతామన్నారు..

## బొంగురం కూడా తిప్పలేదు



హైదరాబాద్,అక్టోబర్5 : బీఆర్ఎస్ తో పొత్తుకు సంకేతాలు ఇచ్చినట్లు కేటీఆర్ చెప్పడం సిగ్గుమాలిన చర్య అని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో కలిసి నడిచాం.. ఎన్నికల్లో కలవలేదు.. అబద్ధాలకు పెట్టింది పేరు బీఆర్ఎస్.. మోడీ అసలు రహస్యాన్ని బయట పెట్టారు.. అందితే జుట్టు.. లేకపోతే కాళ్ళు పట్టుకోవడం బీఆర్ఎస్ వ్యవహార శైలి అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ది పచ్చి అవకాశ వాదమే.. బీఆర్ఎస్ రాజకీయ పరాన్నజీవి.. ముఖ్యమంత్రి చేస్తే %ు=ా% దుకాణం బంద్ చేస్తామని చెప్పింది వాస్తవం కాదా.. వాస్తవాలు చెబితే, కుడితిలో పడ్డ ఎలుకలా వ్యవహరిస్తున్నారు అని ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. సారూ.. కారు పదహారు అన్నారు ఏమయింది?.. ఢిల్లీలో చక్రం తిప్పుతా అన్నారు.. బొంగురం కూడా తిప్పలేదు అని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్. లక్ష్మణ్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ రెండు సభలు జస్ట్ ట్రైలర్ మాత్రమే.. సినిమా ముందుంది అని ఆయన ఎద్దేవా చేశారు. బుకాయించడం, దబాయించడం, అబద్ధాలు చెప్పడం కల్వకుంట్ల కుటుంబానికి అలవాటే అని ఆయన అన్నారు. బీజేపీ ఒక సిద్ధాంతానికి కట్టుబడి, ప్రజాప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకునే పార్టీ అన్నారు. అయితే, జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత సీఎం కేసీఆర్ ఢిల్లీ వచ్చి తనను కలిశారని, కేటీఆర్‌ను సీఎంగా చేస్తే.. తాము ఎన్డీఏలో చేరతామనే విషయాన్ని కేసీఆర్ ప్రతిపాదించారని ప్రధాని మోడీ నిజామాబాద్ సభలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇక, ప్రధాని మోడీ కామెంట్స్ పై మంత్రి కేటీఆర్ కౌంటర్ ఇస్తూ.. అసలు తాము ఎన్డీఏలో చేరడం కాదు.. రాష్ట్రంలో బీజేపీ పార్టీనే తమతో కలిసి వస్తానంటే.. అందుకు తాము ఒప్పుకోలేదని ఆయన క్లారిటీ ఇచ్చారు.

# బీజేపీవి నీచ రాజకీయాలు

## గవర్నర్‌పై మండిపడ్డ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్,అక్టోబర్5 : గవర్నర్ కోటా కింద ప్రకటించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ తిరస్కరించడంపై రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎరుకల జాతిలో ఒకరికి, విశ్వ బ్రాహ్మణ కులంలో ఇంకొకరికి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాం. ఇలాంటి వారిని గవర్నర్ తిరస్కరించారు. దేశంలో బీజేపీ గవర్నర్ వ్యవస్థను అడ్డం పెట్టుకుని నీచ రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు.విశ్వ బ్రాహ్మణులు, ఎరుకల కులాలు జట్టుకట్టి బీజేపీకి గుణపాఠం చెప్పాలి. ఏ పార్టీ అయినా ఎరుకల జాతికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చిందా..? బీఆర్ఎస్ పార్టీలో ఉండి ఎమ్మెల్సీగా ఎన్నికైతే తప్పా..? బీఆర్ఎస్ ఏమైనా నిషేధిత పార్టీనా..? ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ వాళ్లకే నామినేట్ పదవులు కట్టబెట్టారు. ఆ రాష్ట్రానికి ఒక నీతి.. తెలంగాణకు ఒక నీతా..? కులాలు, జాతుల గురించి ఆలోచించిన గొప్ప వ్యక్తి కేసీఆర్ అని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు.

# ప్రతిపక్షాల మాయమాటలు నమ్మొద్దు

## వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



పెబ్బేరు,అక్టోబర్5 : రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి.. అమలు చేస్తున్న సంక్షేమంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ప్రజల బాగోగులను పట్టించుకుంటున్న సీఎం కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టాలన్నారు. గురువారం వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో 28 అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అలాగే పెబ్బేరులో 162, గుమ్మడంలో 100 మందికి డబుల్ ఇండ్లు, జర్నలిస్టులకు నివేశన స్థలాల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగులు వేస్తున్నారని తెలిపారు. తొమ్మిదిన్నరేండ్లలో ఊహించని అభివృద్ధి జరిగింది, మళ్లీ గులాబీ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత ప్రగతి మెరిసేలా చేస్తామన్నారు. ఇప్పటికే పల్లె, పట్నం రూపురేఖలు మారిపోయాయని తెలిపారు. ఐదేండ్లలో వనపర్తిని అన్ని రంగాల్లో ముందుంచిన ఘనత తనకే దక్కుతుందన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు ఎత్తిపోతల పథకంతో 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్న ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. మిషన్ కాకతీయతో చెరువులకు పునర్జీవం, మిషన్ భగీరథతో తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. దళిత, బీసీ, మైనార్టీ బంధుతో చేతివృత్తులు, స్వయం ఉపాధిని ప్రోత్సహించినట్లు వివరించారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ మాయమాటలు చెప్పేందుకు గ్రామాలు, పట్టణాలకు ప్రతిపక్షాల నాయకులు వస్తున్నారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలో పర్యాటక రంగానికి స్వర్ణ యుగం

## మంత్రి శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్,అక్టోబర్5 : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ పర్యాటక రంగం స్వర్ణ యుగంగా మారింది. రాష్ట్రంలో అద్భుతమైన పర్యాటక ప్రదేశాలున్నాయి. ఆదిమానవుడి కాలం నుంచి ఎన్నో చారిత్రక, పురావస్తు, సాంస్కృతిక, వారసత్వ ఆధారాలు ఉన్నాయని ఎక్సైజ్, పర్యాటక శాఖ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో పర్యాటక శాఖ , క్రీడా శాఖ, వారసత్వ శాఖలకు సంబంధించి పలు అభివృధి పనులకు వర్చువాల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గత పాలకులు తెలంగాణ ప్రాంతంలో ఉన్న పర్యాటక సాంస్కృతిక చారిత్రక వారసత్వ సంపదల పట్ల నిర్లక్ష్యం వహించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి వల్ల రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు లభించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కృషి వల్ల వరల్డ్ బెస్ట్ టూరిజం విలేజ్‌గా భూదాన్ పోచంపల్లి గ్రామం ఎంపికైంది.తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఇరిగేషన్, వ్యవసాయ, పారిశ్రామిక, పర్యాటక, సంక్షేమం అభివృద్ధికీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఎంతో చారిత్రక వారసత్వ నేపథ్యం ఉన్న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నారాయణపేటకు సమీపంలో ఉన్న ముడుమాల్ కు అంతర్జాతీయ స్థాయి గుర్తింపనకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన మన్యంకొండ పై రోప్ వే ను 50 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నాం. సీఎం కేసీఆర్ క్రీడలకు పెద్దపీట వేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సుమారు 17 గ్రామాలలో గ్రామీణ క్రీడా ప్రాంగణాలను నిర్మించారని ఆయన చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో సీఎం కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు.

# బీఆర్ఎస్‌లో చేరికలు

జగిత్యాల,అక్టోబర్5 : బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా గొల్లపల్లి మండలం గుంజపడుగు గ్రామం కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు గురువారం సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామం బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు బుర్ర సాయి కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి 30 మంది కార్యకర్తలు మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిసగోని శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు బుర్ర విజయ్, మడ్డి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# విజయ డెయిరీ మరింత పురోగతి

- రైతులకు 350 కోట్ల బకాయిల చెల్లింపు
- రావిర్యాల కొత్త ప్లాంట్‌కు మంత్రుల ప్రారంభోత్సవం
- పాడిరంగాన్ ఇన అభివృద్ధి చేస్తున్నామన్న కెటిఆర్



రంగారెడ్డి,అక్టోబర్5 : విజయ డెయిరీని మరింతగా అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్నామని మంత్రి కెటిఆర్ అన్నారు. రైతులకు అండగా విజయ నిలుస్తుందని అన్నారు. విజయ డెయిరీకి పాలు సరఫరా చేసే పాడి రైతులకు ఇప్పటి వరకు రూ. 350 కోట్ల ప్రోత్సాహకాలు ఇచ్చామని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. పెండింగ్ బకాయిలను కూడా త్వరలోనే అందిస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని రావిర్యాల వద్ద దేశంలోనే అత్యాధునిక, ఆటోమేషన్ ప్రాసెసింగ్ టెక్నాలజీతో నిర్మించిన విజయ మెగా డెయిరీని మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఈ మెగా డెయిరీని 40 ఎకరాల విస్తీర్ణంలో రూ. 250 కోట్లతో నిర్మించారు. రోజుకు లక్ష లీటర్ల టెట్రా బిక్ పాల ఉత్పత్తి చేసేలా మిషనరీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో పాడి రైతులను ఉద్దేశించి మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. భారతదేశంలోనే అతి పెద్దదైన మెగా డెయిరీని మన రాష్ట్రంలో ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. రికార్డు సమయంలో 2 సంవత్సరాల కంటే తక్కువ వ్యవధిలోనే పూర్తి చేసి ప్రారంభించుకున్నాం. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం అభినందనీయం అని కేటీఆర్ పేర్కొన్నారు. వ్యవసాయదారులు, రైతులు వ్యవసాయం మీద, పంటల ఉత్పత్తి మీద కాకుండా పాడి మీద కూడా ఆధారపడుతారని కేటీఆర్ తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రతి రైతు ఇంట్లో ఒకటో రెండు బర్రెలు, ఆవులు ఉంటాయి. ఆ కల్చర్ తరతరాలుగా ఉంది. గత ప్రభుత్వాలు విజయ డెయిరీని ప్రోత్సాహించలేదు. పాలు పోసే రైతులను గత ప్రభుత్వాలు ప్రోత్సహించకుండా నిరుత్సాహపరిచారు. నిర్వీర్యం చేసే ప్రయత్నం చేశారు. మన కేసీఆర్ నాయకత్వంలో పాడి రైతులకు రూ. 4 ఇన్సెంటివ్ ఇవ్వడం ప్రారంభమైన తర్వాత లక్షన్నర లీటర్ల నుంచి 4 లక్షల పైచిలుకు లీటర్లు సరఫరా చేసే స్థాయికి ఎదిగింది. భవిష్యత్‌లో విజయ డెయిరీ మరింత విస్తృతమవుతుందని కేటీఆర్ స్పష్టం చేశారు. న్సెంటివ్ రూపంలో పాడి రైతులకు ఇప్పటి వరకు రూ. 350 కోట్ల ప్రోత్సహకాలు ఇచ్చామని కేటీఆర్ తెలిపారు. మిగతా బాకీ కూడా త్వరలోనే ఇస్తాం. ఆందోళన అవసరం లేదు. ఇందులో రైతులు కూడా ఉన్నారు. ఇప్పటికే రుణమాఫీ కోసం రూ. 21 వేల కోట్లు ఇచ్చాం. రైతుబంధు కింద రూ. 73 వేల కోట్లు ఇచ్చాం. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్ కోసం ఏడాదికి రూ. 10 వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. రూ. 1500 కోట్లు ఖర్చు పెడుతూ రైతుబీమా ఇస్తున్నాం. పాల రైతులకు ఇన్సెంటివ్ ఇస్తున్నాం. ఇలా రైతులకు అన్ని విధాలా అండగా ఉంటున్నాం అని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

# గ్రామాల అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ

- అనేక కార్యక్రమాలతో పల్లెల్లో పచ్చదనం
- మంత్రి జగదీశ్ రెడ్డి వెల్లడి



నల్లగొండ,అక్టోబర్5 : తెలంగాణ రాష్ట్రం వచ్చాక.. సీఎం కేసీఆర్ హయాంలోనే గ్రామాలు సర్వాంగ సుందరంగా అభివృద్ధి చెందా యని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామాభి వృద్ధిలో తెలంగాణ నంబర్ వన్ అన్నారు. చెరువుల పునరుద్ధ రణ, పారిశుద్ధ్యం వంటి కార్యక్రమాలతో గ్రామాలు పచ్చగా ఉన్నాయని అన్నారు. జిల్లాలోని పెన్‌పహాడ్ మండలం చీదెళ్ల గ్రామంలో పర్యటించిన మంత్రి గ్రామంలో నూతనంగా నిర్మించిన బస్ షెల్టర్ ను ప్రారంభించారు. అనంతరం రైతులు తమ ఉత్పత్తులను నిలవ చేసుకోవడానికి వీలుగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలో 10 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నిర్మించ నున్న గోడౌన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం దేశంలోనే ముందు వరుసలో ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నేడు గ్రామాలు అభివృద్ధి చెందాయంటే సీఎం కేసీఆర్ చొరవతోనేనని తెలిపారు. కాళేశ్వరం తొలి ఫలితం అందుకుంది పెన్ పహాడ్ మండలమేనని పేర్కొన్నారు. 2014 కు ముందు బీడు భూములుగా ఉన్న గ్రామాలు, తండాలను వందలాది కిలో మీటర్ల నుంచి గోదావరి జలాలను తెచ్చి సస్యశ్యామలం చేసింది బీఆర్ఎస్ పార్టీ అని స్పష్టం చేశారు. తండాలను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశామని, ఇప్పుడు కొత్త పంచాయతీ భవనాన్ని కూడా నిర్మిస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ రాకముందు, తెలంగాణ వచ్చాక గ్రామాలన్నీ ఎలా అభివృద్ధి చెందాయో పరిశీలించాలన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనిత, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగంధర్, సర్పంచ్ సీతారాంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెన్న సీతారామ్ రెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కీర్తి వెంకట్రావు , రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ గుర్రం అమృతా రెడ్డి. మిరియాల వెంకటేశ్వర్లు, తూముల ఇంద్రసేనారావు పాల్గొన్నారు.

# దర్యాప్తు సంస్థలు టైమ్ వేస్ట్ చేస్తున్నాయి

(మొదటిపేజీ తరువాయి)

భయపడుతున్నారని విమర్శిస్తున్నాయి. ఇదిలా ఉంటే సంజయ్ సింగ్ అరెస్టుపై ఢిల్లీ సీఎం ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడుతూ.. బీజేపీ తీరును దుయ్యబట్టారు. ఢిల్లీ లిక్కర్ కేసు తప్పుడు కేసని, దర్యాప్తులో ఏం బయటపడలేదని, దర్యాప్తు సంస్థలు టైమ్ వేస్ట్ చేస్తున్నాయని, ప్రజలపై తప్పుడు కేసులు పెట్టడం వల్ల దేశం అభివృద్ధి చెందదని ఆయన అన్నారు. అంతకుముందు మనీష్ సిసోడియా బెయిల్ విచారణలో సుప్రీంకోర్టు,ఈడీని ఆధారాలపై ప్రశ్నించడాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ రోజు మనీష్ సిసోడియా బెయిల్‌పై విచారించిన సుప్రీంకోర్టు దర్యాప్తు సంస్థలకు కీలక ప్రశ్నలు సంధించింది. మీ దగ్గర సాక్ష్యాలు ఉన్నాయా..? అని ప్రశ్నించింది. ఢిల్లీ లిక్కర్ కేసులో కొందరు వ్యక్తులకు లబ్ధి చేకూరే విధంగా ఈ మద్యం విధానాన్ని రూపొందించారని సీబీఐ ఆరోపించింది. ఇందుకు కొన్ని వాట్సాప్ మెసేజులను సాక్ష్యంగా సీబీఐ సమర్పించింది. అయితే ఈ మెసేజుల ఆమోదయోగ్యతను సుప్రీం ప్రశ్నించింది. ఈ కేసులో లంచాలపై విజయ్ నాయర్, మనీష్ సిసోడియా మాట్లాడుకోవడం చూశారా..? అప్రూవర్ ఇచ్చిన వాంగ్మూలాన్ని ఎలా సాక్ష్యంగా పరిగణించగలమని కోర్టు వ్యాఖ్యానించింది.

# రైతు సంక్షేమం మాటల్లో కాదు..చేతల్లో చూపాలి


(మొదటిపేజీ తరువాయి)



రైతులను ఉద్దేశించి మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోదీ 2014లో ఒక మాట చెప్పారు.. అదేంటంటే 2022 నాటికి రైతుల ఆదాయం డబుల్ చేస్తానన్నాడని కేటీఆర్ గుర్తు చేశారు. రైతుల ఆదాయం డబుల్ అయిందా? అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో తప్ప ఇతర రాష్ట్రాల్లో రైతుల కష్టాలు డబుల్ అయ్యాయి. ఇతర రాష్ట్రాల్లో రైతుబంధు, రైతుబీమా, 24 గంటల కరెంట్ ఇవ్వలేని దుస్థితి నెలకొని ఉందని కేటీఆర్ తెలిపారు. మోదీ చెప్పినట్టు రైతుల ఆదాయం డబుల్ అయినా, కాకపోయినా.. తెలంగాణలో మాత్రం కేసీఆర్ నాయకత్వంలో పాడి రైతులకు గానీ, ఇతర రైతులందరికీ న్యాయం జరుగుతుంది. తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ తప్పకుండా పరిపుష్టం అవుతోంది. తప్పకుండా గ్రామాల్లో సంపద పెరుగుతుంది. ఆ పెరిగిన సంపదతో తెలంగాణ సస్య శ్యామలంగా ఉంటుందని కేటీఆర్ తెలిపారు. ఇవాళ తెలంగాణలో ఐదు విప్లవాలు మీ కళ్ల ముందే ఆవిష్కృతమవుతున్నాయని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. తద్వారా రైతుల ఆదాయం రెట్టింపు అయ్యే అవకాశం ఉంది. 2014లో కేవలం 68 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం ఉత్పత్తి అయ్యేది. ఇవాళ మూడున్నర కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుంది. పంజాబ్, హర్యానాను దాటిపోయి దేశానికే అన్నపూర్ణ అయింది మన తెలంగాణ. ఇది హరిత విప్లవం ద్వారా సాధించామని కేటీఆర్ పేర్కొన్నారు. ఇక రెండో విప్లవం నీలి విప్లవం.. మత్స్య శాఖ ఆధ్వర్యంలో కోట్లాది చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. మన మత్స్యకారులు కోట్లాది చేపలను పెంచుతున్నారు. దీంతో మత్స్య సంపద అపారంగా పెరిగింది. ఇన్ లాండ్ ఫిషరీస్‌లో భారతదేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని కేటీఆర్ తెలిపారు. లక్షన్నర లీటర్ల పాలు తీసుకునే విజయ డెయిరీ.. ఇప్పుడు 4 లక్షల లీటర్లకు చేరింది. ఇది 10 లక్షల లీటర్లకు కూడా చేరుకోవచ్చు. మీరు ఆదరిస్తే క్షీర విప్లవం వచ్చే అవకాశం ఉందన్నారు కేటీఆర్. గొర్రెల పంపిణీ కూడా చేపట్టాం. రూ. 11 వేల కోట్లతో యాదవ, కురుమ సోదరులకు గొర్రెలను అందిస్తున్నాం. తద్వారా మాంస ఉత్పత్తి అవుతోంది. అంటే గులాబీ విప్లవం వస్తుంది. దీంతో యాదవ, కురుమ సోదరులకు అదనపు ఆదాయం వచ్చేలా కృషి చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు. ఇచ చివరిది.. ఎల్లో విప్లవం. అదే ఆయిల్ పామ్ రెవల్యూషన్.. 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ పంటను ప్రోత్సహిస్తున్నాం. రైతు ఆదాయం డబుల్ కావాలంటే ఈ ఐదు విప్లవాలు కలిసికట్టుగా నడిస్తే గ్రామీణ ప్రాంతాల్లో రైతు ఆదాయం రెట్టింపు అవుతుంది. ఈ ఐదు రకాల విప్లవాలు తెలంగాణలో మన కళ్ల ముందు సాక్షాత్కారం అవుతున్నాయి. అందుకే తెలంగాణ గ్రామాల్లో సంపద పెరిగిందని మంత్రి కేటీఆర్ వివరించారు.

# ఖమ్మం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం

## మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మం,అక్టోబర్5 : సీఎం కేసీఆర్, రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి కేటీఆర్ సహాయ, సహకారాలతో ఖమ్మం నగరాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామనిరవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన ఖమ్మం నగరంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. నిర్మాణం పూర్తి చేసుకున్న అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం నగరంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో పలువురు లబ్ధిదారులకు గృహలక్ష్మి మంజూరు పత్రాలు అందించారు. పలుచోట్ల నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనాల్లో మాట్లాడారు. ఖమ్మం నియోజకవర్గ అభివృద్ధికి నిబద్ధత, చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని స్పష్టం చేశారు. నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే 2 వేల మందికి డబుల్ బెడ్ రూం ఇండ్లు అప్పగించామన్నారు. అలాగే అర్హులైన వారికి గృహలక్ష్మి మంజూరు పత్రాలు అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి జీవో 58 ప్రకారం ఇండ్ల పట్టాలు అందజేస్తున్నామన్నారు. నగరంలోని ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ నీరు అందిస్తున్నామన్నారు. గతంలో నగరంలో తీవ్ర నీటి ఎద్దడి ఉండేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే నీటి సమస్యకు పరిష్కారం దొరికిందన్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ మహానగరం తర్వాత అంతటి ప్రగతి సాధించిన నగరం ఒక్క ఖమ్మమేనని స్పష్టం చేశారు. ముమ్ముందు మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామన్నారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని, బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఖమ్మం నగర మేయర్ నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, నగరపాలకసంస్థ కమిషనర్ ఆదర్శ్ సురభి, బీఆర్ఎస్ ఖమ్మం నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# చట్టసభ సభ్యులు అవినీతికి పాల్పడితే విచారణ నుంచి రక్షణ..

(మొదటిపేజీ తరువాయి)

నుంచి వారికి రక్షణ కల్పిస్తూ.. 1998లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలని దాఖలైన కేసులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ సారథ్యంలోని రాజ్యాంగ ధర్మాస నం విచారణ చేపట్టింది. 1998 సుప్రీంకోర్టు తీర్పు ను ప్రస్తావించిన ధర్మాసనం.. నేరపూరిత చర్యతో సంబం ధం లేకుండా చట్టసభల సభ్యులకు రక్షణ లభిస్తున్నట్లు పేర్కొంది. రక్షణ అంశాన్ని పరిశీలించాల్సి ఉందని జస్టిస్ బోపన్న, జస్టిస్ సుందరేశ్, జస్టిస్ నర్సింహా, జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం పేర్కొంది. యావత్ దేశాన్ని కుదిపేసిన ముడుపుల కేసులో 25ఏళ్ల తర్వాత 1998నాటి తీర్పును పున:పరిశీలించేందుకు గతనెల 20న అంగీకరించిన సుప్రీంకోర్టు.. ఇది రాజకీయ నైతికతకు సంబంధించిన చాలా ముఖ్యమైన విషయమని పేర్కొంది. ఇటీవలె ఆ కేసును పరిశీలించిన జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం.. సభలో చేసే ప్రసంగాలు, అక్కడ వేసే ఓట్లపై ఎంపీలకు రాజ్యాంగపరమైన రక్షణ ఉంటుందని పి.వి.నరసింహారావు వర్సెస్ సీబీఐ కేసులో 1998లో వెలువడిన తీర్పును పునఃపరిశీలిస్తామని తెలిపింది. రాజకీయ నైతికతపై ప్రభావం చూపే ఈ అంశం ముఖ్యమైనదేనని అభిప్రాయపడుతూ ఏడుగురు సభ్యుల విస్తృత ధర్మాసనాన్ని ఏర్పాటు చేస్తామని వెల్లడించింది. కొన్నేళ్ల క్రితం జరిగిన ఝార్ఖండ్ ముక్తి మోర్చా అవినీతి కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. 2012 రాజ్యసభ ఎన్నికల్లో ఆ పార్టీ శాసనసభ్యురాలు సీతా సోరెన్ ఒక పార్టీ అభ్యర్థికి ఓటు వేయడానికి లంచం పుచ్చుకుని మరొకరికి ఓటు వేశారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ క్రిమినల్ కేసును కొట్టివేయాలని కోరుతూ ఆమె తొలుత ఝార్ఖండ్ హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ తిరస్కరించడం వల్ల సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు చట్టసభల్లో అవినీతికి పాల్పడినప్పుడు వారిపై చర్యలు తీసుకోవచ్చా వారికి రక్షణ ఉంటుందా? అనే అంశాన్ని 2019లో అప్పటి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం పరిశీలించింది. ఈ కేసుకు ఎంతో ప్రాముఖ్యం ఉందంటూ ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి సిఫార్సు చేసింది.

# వరదలతో సిక్కిం కకావికలం

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు తెలిపారు. నదీ ప్రవాహ ఉద్ధృతి కారణంగా దిగువ ప్రాంతాలకు కొట్టుకుపోయే అవకాశం ఉండటం వల్ల లోతట్టు ప్రాంతాలపైనే ప్రధానంగా దృష్టి సారించారు. వరద ప్రభావం ఉన్న 4 జిల్లాల్లో 26 పునరావాస క్యాంపులు ఏర్పాటు చేసినట్లు విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. సిక్కింలోని మంగన్ జిల్లాలో 10వేలమంది, పాక్యోంగ్‌లో 6,895 మంది, నామ్‌చీలో 2579 మంది, గ్యాంగ్‌టక్‌లో 2,570 మందిపై వరదల ప్రభావం పడింది. మూడు జిల్లాల్లో 11వంతెనలు ధ్వంసమయ్యాయి. ఒక్క మంగన్ జిల్లాలోనే 8వంతెనలు కొట్టుకుపోగా.. నామ్‌చీ జిల్లాలో రెండు, గ్యాంగ్‌టక్ జిల్లాలో ఓ వంతెన ధ్వంసమైంది. వరద ప్రభావిత జిల్లాల్లో తాగునీటి పైపు లైన్లు, మురుగు నీటి కాల్వలు, 277 కాంక్రీట్, కాంక్రీట్‌యేతర నివాసాలు దెబ్బతిన్నాయి. చుంగ్‌తాంగ్ పట్టణంలోని 80శాతం తీవ్రంగా వరద ప్రభావానికి గురైంది. సిక్కిం రాష్ట్రానికి జీవనాడిగా ఉన్న పదో నెంబరు జాతీయ రహదారి చాలా ప్రాంతాల్లో ధ్వంసమైంది. ఆకస్మిక వరదలతో తీవ్ర ప్రభావానికి గురైన సింగ్‌తామ్ ప్రాంతాన్ని సిక్కిం సీఎం తమాంగ్ సందర్శించి తాజా పరిస్థితిని సమీక్షించారు. అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించిన ఆయన సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల వారికి పునరావాసం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. వరదల్లో చిక్కుకుపోయిన పర్యటకులతో సిక్కిం పర్యటక శాఖ అధికారులు టచ్‌లో ఉన్నట్లు సిక్కిం విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. చుంగ్‌తాంగ్ ప్రాంతంలో వరద నీటి మట్టాలు పెరుగుతున్నట్లు స్థానిక ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

# బిజెపికి దూరం అవుతున్న పార్టీలు !

భారతీయ జనతాపార్టీతో తెగదెంపులు చేసుకుంటున్నట్టు, ఎన్‌డిఎ నుంచి వైదొలుగుతున్నట్టు అన్నాడీఎంకె ఇటీవలే అధికారికంగా ప్రకటించింది. నిజానికి అన్నాడిఎంకెతో అంటకాగినందుకు తమిళనాడుకు బిజెపి ఒరగబెట్టిందేమీ లేదు. అలాగే అప్రయత్నంగానే ఆంధ్రప్రదేశ్‌లో పవన్ కళ్యాణ్ కూడా ఎన్డీఎ కన్నా టిడిపితో కలసి ముందుకు సాగాలని నిర్ణయించారు. ఈ రెండు పరిణామాలు దక్షిణాదిలో ఎదగాలనుకుంటున్న ఆ పార్టీకి ఎదురుదెబ్బగానే భావించాలి. ఎందుకంటే ఎపిలో జగన్ అక్రమాలపై బిజెపి నోరు మెదపడం లేదు. పవన్ కళ్యాణ్ గతంలో నేరుగా ప్రధాని మోడీని కలిసినా పెద్దగా ప్రయోజనం దక్కలేదు. ఈ క్రమంలో ఎన్డీఎతో కలసి వెళ్లడం కన్నా..టిడిపితో కలసి కొట్లాడడం మేలని భావించి ఉండవచ్చు. ఉత్తరాదిలో కూడా కొన్ని పార్టీలు ఇలాంటి నిర్ణయాలే తీసుకున్నాయి. ఎందుకంటే బిజెపితో అంటకాగడం వల్ల పార్టీకి గాని, ఆ రాష్ట్రానికి గానీ ఒనగూరే ప్రయోజనం సున్నా. ఇకపోతే తెలంగాణలో కూడా బిజెపితో అంటకాగిన బిఆర్‌ఎస్ తన నిర్ణయాన్ని మార్చుకుని బిజెపికి వ్యతిరేక పార్టీగా నిలిచింది. అయినా ఎన్డీఎలో చేరడానికి కెసిఆర్ సుముఖత చూపినా..తానే వద్దన్నానని ప్రధాని మోడీ నిజామాబాద్ సభలో చెప్పుకొచ్చారు. ఎన్డీఎతో అంటకాగిన సమయంలో లేదా..దూరంగా ఉండడంవల్ల బిఆర్‌ఎస్‌కు తెలంగాణకు ఒనగూరిందేమీ లేదు. కేంద్రంలోని బిజెపితో ప్రయోజనం కానరాకనే ఒక్కో పార్టీ దూరం అవుతున్నాయి. గతంలో ఎన్డీఎ కన్వీనర్‌గా ఉన్న చంద్రబాబు అక్రమంగా అరెస్ట్ అయినా ఆయన గురించి పట్టించుకోవడం లేదు. సరికదా..చంద్రబాబు పతనం కోరుకుంటున్నారన్న వార్తలు గుప్పుమన్నాయి. ఈ క్రమంలో తమిళనాడుకు చెందిన ఎఐడిఎంకె కూడా ఇలాగే ఆలోచించి ఎన్డీఎ నుంచి బయటకు వచ్చి ఉంటుంది. బిజెపితో ఉండడం వల్ల తమిళనాట ఆ పార్టీకి నష్టమే తప్ప లాభం లేదు. చెన్నైలోని పార్టీ కార్యాలయంలో తమ ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా శాఖల అధ్యక్షులతో సహా అందరూ హాజరైన విస్తృత సమావేశంలో, ఈ తీర్మానాన్ని పార్టీ ఏకకంఠంతో ఆమోదించింది. ప్రకటన వెలువడగానే పార్టీ కార్యకర్తలంతా టపాసులు పేల్చి, డాన్సులు చేసి సంబరాలు చేసుకున్నారు. బిజెపితో ఎంతో సాన్నిహిత్యం ఉన్నా ఏకంగా అది చెదిరిపోవడం కచ్చితంగా ఆశ్చర్యం కలిగించేదే. బీజేపీ తమిళనాడు శాఖ అధ్యక్షుడు చేస్తున్న ప్రకటనలు కారణంగా అన్నాడీఎంకె ఎన్డీఎకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. అన్నాదురై, జయలలిత సహా ఎవరినీ విడిచి పెట్టకుండా అన్నామలై చేస్తున్న వివాదాస్పద వ్యాఖ్యలు తమను ఈ నిర్ణయానికి పురిగొల్పినట్టు పార్టీ నేతలు చెబుతున్నారు. అన్నామలైకి ముకుతాడువేయమని, ఆయన స్థానంలో మరొకరిని నియమించమని ఎఐడిఎంకు నాయకులంతా కోరితే, అన్నామలై కారణంగానే తమిళనాడులో బీజేపీ బలపడిందని, మార్చేది లేదని బీజేపీ అధిష్ఠానం తేల్చేసింది. పదవిలోకి వచ్చినప్పటినుంచీ అన్నామలై అదేరీతిన మాట్లాడుతున్న ప్పటికీ, ఇంతకాలమూ భరిస్తూ వచ్చిన అన్నాడీఎంకె సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ నిర్ణయం తీసుకుంది. నిజానికి దక్షిణాదిలో బలపడాలన్న లక్షణం ఎక్కడా బిజెపిలో కానరావడం లేదు. తెలంగాణ, ఎపిల్లో అనుసరిస్తున్న విధానాలు పార్టీని ప్రజలకు దూరం చేస్తోంది. బీజేపీని, దాని సిద్ధాంతాన్ని, విధానాలను వ్యతిరేకిస్తున్న వారు సైతం జతకట్టి మోసపోయారు. తమిళనాట దశాబ్దాల చరిత్ర ఉన్న ఓ ప్రాంతీయ పార్టీ ఒక చిన్నస్థాయి వ్యక్తిని దుష్టశక్తిగా చిత్రీకరిస్తూ కూటమినుంచి వైదొలగడం కేవలం యాదృచ్ఛికంగా భావించరాదు.తమిళనాడులో ఏమి జరుగుతోందో, తమ రాష్ట్రశాఖ అధ్యక్షుడు ఏ విధంగా వ్యవహరిస్తున్నారో బీజేపీ పెద్దలకు తెలియకుండా ఉండదు. అలాగే ఎపిలో ఏం జరుగుతుందో కూడా తెలియంది కాదు. తెలంగాణలోఎలాముందుకు వెళ్లలేక చతికిల పడ్డారో తెలియంది కాదు. ఇవన్నీ కూడా దాయిపెట్టలేం. అన్నాడీఎంకే పోయినపక్షంలో మరింత ప్రయోజనం ఉంటుందని, తృతీయశక్తిగా ఇంకా బలపడవచ్చునని తమిళనాడు బీజేపీ పెద్దలూ భావించివుండవచ్చు. జయలలిత మరణం తరవాత ఎఐడిఎంకెతో ఎన్నికల పొత్తు, రెండు గ్రూపులూ ఒక్కటై శశికళను పార్టీనుంచి సస్పెండ్‌చేయడం వంటివి తెలిసినవే. సుదీర్ఘకాలం న్యాయస్థానాల్లోనూ, ఎన్నికల సంఘంలోనూ కొనసాగిన ఈపీఎస్–ఓపీఎస్ యుద్ధంలో అంతిమంగా పళనిస్వామి నిలదొక్కుకున్నా, బీజేపీ నడిపిన ఈ జగన్నాటకంతో జయలలితపార్టీ క్రమంగా బలహీనప డుతూవచ్చి లోక్‌సభ ఎన్నికల్లో చావుదెబ్బతిని, అనంతరం అసెంబ్లీ ఎన్నికల్లో పూర్తిగా అధికారాన్ని కోల్పోవలసి వచ్చింది. ఆ తరువాత జరిగిన వివిధ ఉప ఎన్నికల్లోనూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా అధికార డీఎంకెకు ధీటుగా నిలవలేకపోయింది. బీజేపీతో స్నేహం తన సైద్ధాంతిక మూలాలను, ఓటుబ్యాంకును దెబ్బతీస్తున్నదని వారు ఆలస్యంగా గుర్తించారు. ఆలస్యంగా అయినా మేల్కొని తమ జూలు విదిలించారు. ఎపిలో కూడా జనసేన అలాంటి నిర్ణయమే తీసుకున్నట్లుగానే భావిస్తోంది. స్నేహం కొనసాగించాలనుకున్నప్పుడు పరస్పర ప్రయోజనాలు కూడా ముఖ్యం. ఈ సిద్ధాంతాన్ని బిజెపి పాటించడం లేదని తెలుసుకోవచ్చు. ఇలాగే సాగితే అనేక పార్టీలు ఎన్‌డిఎ నుంచి వైదొలగవచ్చు. స్నేహం అర్థం గుర్తించి, అందుకు తగ్గట్లుగా రాష్ట్రాల ప్రయోజానాలు కాపాడకపోతే ఏ పార్టీ అయినా దూరంకాక తప్పదు. ఇలా ఎన్డీఎ బలహీనపడితే అది బిజెపికి దెబ్బగా భావించాలి.


# 163 ఏళ్లుగా చెక్కు చెదరని మూల రూపం

## భారతీయ శిక్షాస్మృతి సృష్టికర్త మెకాలే
## అక్టోబర్ 6..ఐపిసి అమలు లోనికి వచ్చిన దినం


(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

భారతీయ శిక్షాస్మృతి (ఇండియన్ పీనల్ కోడ్ ఐ పి సి) భారత ప్రభుత్వ ధర్మ శాస్త్రం. భారత దేశంలో నేరాలు చేసిన వారికి దీనిని అనుసరిం చే శిక్ష వేస్తారు. ఇండియన్ పీనల్ కోడ్ (భారతీయ శిక్షాస్మృతి) 1860 – 1860 అక్టోబరు 6 నాడు (1860 లో చేసిన 45 వ చట్టం) మొద లైంది. ఇండియన్ పీనల్ కోడ్ జమ్ము కాశ్మీర్లో కూడా అమలు లో ఉంది. కానీ, ఈ రాష్ట్రంలో ఇండియన్ పీనల్ కోడ్ అనరు. రన్‌బీర్ పీనల్ కోడ్ (ఆర్.పి.సి) అని పిలుస్తారు. ఇండియన్ పీనల్ కోడ్ మూలాలు 1860 నాటి ఆంగ్లేయుల వలస పాలనలో (బ్రిటిష్ ఇండియా) ఉన్నాయి.

1860 నాటి బ్రిటిష్ ఇండియా చేసిన చట్టం ద్వారా ఇండియన్ పీనల్ కోడ్ అమలు లోకి వచ్చింది. మొట్టమొదటి ఇండియన్ పీనల్ కోడ్ చిత్తుప్రతి 1860 లో, మొదటి లా కమిషన్ అజమాయిషిలో జరిగింది. మొదటి లా కమిషన్ ఛైర్మన్ లార్డ్ మెకాలే (థామస్ బాబింగ్టన్ మెకాలే, ఫస్ట్ బేరన్ మెకాలే పి.సి. (జ 1800 అక్టోబరు 25 మరణం 1859 డిసెంబరు 28) ). (ఈయనే భారత దేశంలో ఆంగ్ల విద్యా బోధనకు పునాది వేసిన వాడు). మొదటి ఇండియన్ పీనల్ కోడ్ 1862 సంవత్స రంలో, అమలు లోకి వచ్చింది. నాటి నుంచి ప్రపంచం లోను, భారతీయ సమాజాల లోను, విద్యాపరంగా, వైజ్ఞానికంగా, సముద్రాలలో, సముద్ర గర్భాలలో, రోదసీ లోను, ప్రయాణ వాహనాల లోను, న్యాయపరంగా, వైద్యరంగం లోను, ఉద్యోగ రంగం లోను, బాంక్ లావాదేవీలు (ఏ.టి.ఎమ్), సెల్ ఫోన్లు, సైబర్ నేరాలు, కంప్యూటర్ రంగాలలో జరిగిన సమస్తమైన మార్పు లను, మన భారతీయ శిక్షా స్మృతి అనేకమైన మార్పులు, చేర్పులకు గురి అవుతూ, నేటి రూపాన్ని పొందింది.




గృహ హింస సెక్షన్ 498–ఎ ఒక ఉదాహరణ. మన భారతీయ శిక్షాస్మృతిలో 511 సెక్షన్లు ఉన్నాయి. వరకట్నం ఛట్టాలు మరో ఉదాహరణ. వరకట్న సమస్య, ఐరోపా, అమెరికా దేశాలలో లేదు కాబట్టి, వరకట్న చట్టాలు, శిక్షలు వారి శిక్షా స్మృతిలో లేవు. లార్డ్ మెకాలే, నాటి ఫ్రెంచి పీనల్ కోడ్, లివింగ్‌స్టోన్స్ కోడ్ ఆఫ్ లూసియానా అనే రెండు ప్రామాణిక గ్రంథాలను ఆదర్శంగా తీసుకుని, మన ఇండియన్ పీనల్ కోడ్ 'చిత్తు ప్రతి' ని తయారు చేసాడు. భారతీయుల ప్రామాణిక గ్రంథాలైన మను స్మృతిని, యాజ్ఞవల్క్య స్మృతిని, నాటి వైదిక పండితుల సలహా, సహాయం కూడా తీసు కున్నాడు. శిక్షల విషయంలో, ఆ నాటి పెద్దలు, పండితులు, రాజులు అభిప్రాయాలను కూడా లెక్కలోకి తీసుకున్నాడు. లార్డ్ మెకాలే మహా మేధావి అయినా, తన అభిప్రాయాల కంటే, నాటి భారత దేశ మత, సాంఘిక, సామాజిక వ్యవస్థలకు, ఆఛార వ్యవహా రాలకు విలువ ఇచ్చి, వారి అభిప్రాయాలను గౌరవించి, తన మేధస్సుతో 'ఇండియన్ పీనల్ కోడ్' చిత్తుప్రతి తయారు చేశాడు. 1860 నాటి ఇండియన్ పీనల్ కోడ్ చిత్తు ప్రతి, మూల రూపం, నేటికీ చెక్కు చెదరలేదు.

దీనిమీద కొన్ని విమర్శలు ఉన్నప్పటికీ, ఈ నాటికీ, న్యాయ శాస్త్రంలో, దీనికి తిరుగు లేదు. పాకిస్తాన్ స్వాతంత్ర్యం పొందిన తర్వాత, ఇండియన్ పీనల్ కోడ్ని యధా తథంగా పాకిస్తాన్ తన దేశంలో అమలు చేసింది. దాని పేరు పాకిస్తాన్ పీనల్ కోడ్ (పి.పి.సి). బంగ్లాదేశ్ కూడా బంగ్లాదేస్ పీనల్ కోడ్ పేరుతో అమలు చేసింది. బ్రిటిష్ వలస దేశాలైన, మియన్మార్ (నాటి బర్మా), శ్రీలంక (నాటి సిలోన్, మలే సియా, సింగపూర్, బ్రూనీ దేశాలు కూడా మన ఇండియన్ పీనల్ కోడ్ ను యధాతథంగా (మక్కికి, మక్కి) అమలు చేస్తున్నాయి. లార్డ్ మెకాలే తయారు చేసిన 'చిత్తుప్రతి' ని, నాటి ఛీఫ్ జస్టిస్ సర్ బార్నెస్ పీకాక్, కలకతా సుప్రీమ్ కోర్టు న్యాయాధిపతి (ఇతను నాటి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు కూడా) సునిశితంగా, సుదీర్ఘం గా, పరిశీలించి, పరీక్షించాడు. వారి పరిశీలన తర్వాత ఇండియన్ పీనల్ కోడ్ 1860 అక్టోబరు 6 నాడు చట్టసభ ఆమోదం పొందింది. దురదృష్ట వశాత్తు, ఇండియన్ పీనల్ కోడ్ సృష్టికర్త లార్డ్ మెకాలే తన కృషి, చట్టమై, అమలు జరగటం చూడలేదు. కారణం మెకాలే 1859 డిసెంబరు 28 న, తన 59వ ఏట, మరణిం చాడు. ఆయన అవివా హితుడు. ఇండియన్ పీనల్ కోడ్ 1837 లోనే నాటి గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా ఇన్ – కౌన్సిల్ కి నివేదించినా, 1860 సంవత్సరం వరకూ అది వెలుగు చూడలేదు. 1830కి ముందు, భారత దేశంలో, 'ది ఇంగ్లీష్ క్రిమినల్ లా', అనేక చట్ట సవరణలతో, నాటి ప్రెసిడెన్సీ టౌన్ లలో (బొంబాయి, కలకత్తా, మద్రాసు అమలు జరిగేది. ఈ ఇండియన్ పీనల్ కోడ్ ప్రపంచమే కు గ్రామంగా మారినా, జీవితం వేగవంత మైనా, సమాజాలు మారుతున్నా, ప్రపంచమే మారి పోతున్నా కూడా, 162 సంవత్సరాల నుంచి చెక్కు చెదరకుండా, ఉన్నది అంటే, మెకాలే దూరదృష్టి. ఆయన మేధస్సు అనితర సాధ్యం. మరో పది దేశాలకు కూడా తన గ్రంథం ఆయా దేశాలకు వేదం, బైబిల్, ఖురాను అయ్యింది.

ఇండియన్ పీనల్ కోడ్ ( భారతీయ శిక్షాస్మృతి ), 1860, నేరాల పరంపరను సేకరించి , వాటికి పడే శిక్షలకు అనుగుణంగా నేరాల విభజన ( వర్గీకరణ )ను చేసింది. నేర పరిశోధనను, ప్రాసిక్యూషన్ ను విభజించ మని ( బ్రిటన్ లోని సి.పి.ఎస్.న్ వలె) దానివలన నేరాలు , శిక్షలు తొందరగా పరిష్కారం అవుతాయని పేర్కొంది.

న్యాయ శాస్త్రం లోని పదాల అర్థాల వివరణ, శిక్షలు గురించిన వివరణ, సాధారణమైన మినహా యింపులు, స్వీయ రక్షణ హక్కు నుంచి, అబెట్మెంట్ , (నేరానికి సహకరించుట), నేరపూరితమైన కుట్ర , చట్టము అతిక్రమించు కుట్ర, దేశానికి వ్యతిరేకంగా (దేశ ద్రోహం) చేసే నేరాలు, పదాతి దళం (ఆర్మీ), నౌకాదళం (నేవీ), వాయుసేనా దళం (ఏర్ ఫోర్స్), ఈ మూడు దళాలకి సంబదించిన నేరాలు. (1917లో నేవీ (నౌకాదళం), ఏర్ ఫోర్స్ (వాయుసేనా దళం), సైన్య వ్యతిరేక నేరములు, ప్రజల శాంతి , భద్రతలకు భంగం కలిగించే, ప్రజా సేవకులైన ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన నేరాలు, ప్రభుత్వ ఉద్యోగులు చేసే నేరాలు, ఎన్నికలు వాటికి సంబంధించిన నేరములు, కోర్టు ధిక్కరణ నేరాలు (కంటెంప్ట్ ఆఫ్ లాఫుల్ అథారిటీ ఆఫ్ పబ్లిక్ సర్వెంట్స్), తప్పుడు సాక్ష్యాలు, పబ్లిక్ జస్టిస్ కి వ్యతిరేకంగా చేసే నేరాలు, నాణెములు (ప్రభుత్వ ధనము), ప్రభుత్వము ముద్రించే స్టాంపులు, తూనికలు మరియు కొలతలు – సంబంధించిన నేరాలు, ప్రజల ఆరోగ్యము, భద్రత, సౌకర్యము, మర్యాద, నీతి కి సంబంధించిన నేరాలు, మతానికి సంబంధమైన నేరాలు, మానవ శరీరానికి హాని కలిగించే నేరాలు, తదితర నేరాలను, శిక్షలను ఇందులో పెరకకొన్నారు.

# మహిళా సాధికారతకు సీఎం కేసీఆర్ కృషి

## ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట,,అక్టోబర్5 : మహిళా సాధికారత కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నట్లు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. గురువారం వరంగల్ జిల్లా నర్సంపేటలో మహిళలకు 500 కుట్టు మిషన్లను ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలను తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటున్నదని అన్నారు. వారికి అన్ని రంగాల్లో సీఎం కేసీఆర్ ప్రాధాన్యతను ఇస్తున్నారని తెలిపారు. మహిళలకు ప్రత్యేకంగా స్కిల్ డెవలప్‌మెంట్‌లో శిక్షణ ఇచ్చి ఉపాధి, వ్యాపార రంగంలో రాణించేలా ప్రొత్సాహం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేకంగా నియోజకవర్గంలో 3500 మంది మహిళలకు కుట్టు శిక్షణ ఇచ్చి, ఉచితంగా కుట్టు మిషన్లను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

మళ్లీ ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. ఓట్ల సమయం రాగానే ప్రతిపక్ష పార్టీలకు చెందిన నాయకులు మాయమాటలు చెబుతున్నారని అన్నారు. వారి మాటలను మహిళలు ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మొద్దని కోరారు. కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీ, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట నారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




' ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

–ఎడిటర్

# ఫలించిన కృషి (కథ )



ధనలక్ష్మి టీచర్ సైన్స్ ఉపాధ్యాయురాలు. వినాయక చవితి ఇంకా నెల రోజులు ఉందనగా, ఒక ఆటో మాట్లాడుకుని మైక్ తీసుకుని "ఈసారి మనం మట్టి వినాయకుడిని పెట్టుకుని పూజిద్దాం అందరూ సహకరించండి. పర్యావరణం దెబ్బ తినకుండా మనం ఈసారి ప్రతి చోట మట్టి వినాయకులనే వీధి, వీధి లలో ప్రతిష్టిద్దాం " అని ప్రచారం చేసేది. అలా ప్రతి దినం సాయంత్రం, సెలవు దినాలలో ప్రచారం చేసేది. ఆమె ప్రచారం విని కొందరు పెదవి విరిచారు. ఈమె ఒక్కటే పర్యావరణ పరిరక్షకురాలా! అనుకున్నారు. "మట్టి వినాయకుడినే పూజిద్దాం " అని వినాయక చవితి పండుగ వరకు ప్రచారం చేసింది. ఊహు ఆమె ప్రచారం ఏ ఒక్కరి మనసులలో నాటుకోలేదు. తమ ఇంటికి సమీపం లోనే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో కూడిన, రంగుల భారీ వినాయక విగ్రహం వెలిసింది. ఏ ఒక్క చోట కూడా మట్టి వినాయకుని విగ్రహం పెట్టలేదు. కొన్ని చోట్ల టపాసులు పేలుస్తూ రంగు, రంగు ల వినాయక విగ్రహాలు వెలిశాయి. సోమ వారం పండుగ ఉండగా, శని వారం ఆమె స్కూల్ కు వెళితే "వస్తుందండి పర్యావరణ ప్రేమికురాలు "అఅంటూ గుస గుస లాడకున్నారు తోటి ఉపాధ్యాయురాళ్ళు. పిల్లలు పాఠశాలలో మట్టి విగ్రహం కాక రంగుల విగ్రహం పెట్టారు. పిల్లలకు తను బోధించిన పర్యావరణం పాఠం ఏమాత్రం బోధ పడలేదు. తన శ్రమ అంతా వృధా అయింది అనుకుని ఆరోజు మధ్యాహ్నం సెలవు తీసుకుని ఇంటికి వెళ్ళుతుండగా కిరణ్ "మేడమ్ " అంటూ పిలిచాడు. వెనక్కి తిరిగి కిరణ్ చూసింది ధన లక్ష్మి మేడమ్. "మా ఇంటిలో, మా ఇంటికి సమీపం లో మట్టి వినాయకులనే పెడుతున్నాం మేడమ్. మీరు చెప్పిన విషయాలు మా కాలనీ వాసులు విన్నారు. నికెల్, కాడ్మియం, క్రోమియం, ఆర్సెనిక్, సీసం వంటి లోహాలతో వినాయక విగ్రహాలు తయారు చేస్తున్నారు, ఆ విగ్రహాల తయారీకి రంగుల రసాయనాలు వాడుతున్నాం. ఇవి హానికరం" అని చెబితే మా కాలనీ పెద్ద అభి నందించారు. టీచర్ ఆశ్చర్యంగా చూసి "నిమజ్జనం గురించి చెప్పలేదా "అంది. తల ఉపాడు కిరణ్."నిమజ్జనం పేరిట వేల టన్నుల ప్లాస్టర్ ఆఫ్ పారిస్ చెరువులో చేరితే చెరువు అడుగు భాగం అంతా కాంక్రిట్ గా మారిపోతుంది.

మరియు నూనెతో చేసిన పదార్థాలను ప్రసాదాల రూపంలో వినాయకుడితో పాటు నీళ్ళల్లో విసిరేస్తే చమురు తెరలతో నీరు నిండి ఆక్సిజన్ అందక జల చరాలు చనిపోతాయి " మీరు చెప్పిన విషయాలు అన్ని చెబితే మా కాలనీ వాళ్ళు విని మట్టి వినాయకుడినే పెట్టబోతున్నారు. రేపు ప్రారంభోత్సవం రోజున మీరు రావాలి అన్నాడు. టీచర్ వాడి మాటలు విని సంతోషించింది " తప్పకుండా వస్తాను కిరణ్, మీ కాలనీ వాసులు పర్యావరణానికి జరిగే నష్టం ఊహించారు. నా శ్రమ ఫలించింది. కనీసం మీ కాలనీ వాసులయినా గ్రహించారు. అదే నాకు మంచి బహుమతి ". మీ లాగే ఈ పట్టణమంతా మట్టి వినాయకులనే పెట్టాలని కోరుకుందాం "అంది. "మీ కృషి ఫలించాలి టీచర్ "అన్నాడు కిరణ్.

..కనుమ ఎల్లారెడ్డి, తాడిపత్రి,
93915 23027.

# నేపాల్‌లో చైనా ఆటలకు చెక్ పెట్టిన భారత్ !.



చైనా రుణంతో నేపాల్‌లోని లుంబినీ, పోఖ్రాలలో నిర్మితమైన రెండు అంతర్జాతీయ విమానాశ్రయాలు ఉపయోగంలో లేనివిగా మారా యి. ఈ రెండు విమానాశ్రయాల్లో టెర్మినల్ భవనం నుంచి రన్‌వే వరకు నిర్మాణం చాలా కాలం క్రితమే పూర్తయింది. ప్రతిరోజూ ఒకటోరెండో దేశీయ విమానాలు టేకాఫ్, ల్యాండింగ్ అవుతున్నాయి. అయితే ఈ విమానాశ్రయాలు ఇప్పటికీ అంతర్జాతీయ విమానాల రాక కోసం వేచి చూస్తున్నాయి. ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని చూసి వ్యాపార దృష్టితో పెద్దఎత్తున అప్పులు చేసి, భూములు కొని, విలాసవంతమైన హోటళ్లను నిర్మించినవారు ఇప్పుడు ఆదాయం లభించక ఇబ్బందులు పడుతున్నారు. ఈ హోటళ్లు నిత్యం ఖాళీగా కనిపిస్తున్నాయి. ప్రతి సంవత్సరం లక్షల మంది బౌద్ధ పర్యాటకులు లుంబినీని సందర్శిస్తారు. అయితే వారిలో ఎక్కువ మంది ఖాట్మండు నుండి దేశీయ విమానాల ద్వారా నగరానికి చేరుకుంటారు. పోఖ్రాలోనూ ఇదే పరిస్థితి ఉంది. ఇక్కడ అంతర్జాతీయ విమానాశ్రయాలు నిర్మించినా పర్యాటకుల సంఖ్య ఆశించిన స్థాయిలో పెరగకపోవడానికి భారత్, చైనాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలే కారణమని నేపాల్ బావిస్తోంది. లుంబినీ డెవలప్‌మెంట్ ట్రస్ట్ తెలిపిన వివరాల ప్రకారం 2022లో నేపాల్ ప్రభుత్వం చైనా రుణంతో గౌతమబుద్ధ అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి 76 మిలియన్ డాలర్ల మొత్తాన్ని వెచ్చించింది. గత ఏడాది మేలో ఈ విమానాశ్రయం కార్యకలాపాలు ప్రారంభించింది. ఈ విమానాశ్రయం కారణంగా పర్యాటకులు రాజధాని ఖాట్మండు నుండి 250 కిలోమీటర్ల దూరం ప్రయాణించే బదులు నేరుగా లుంబినీకి చేరుకోవచ్చు. అయినప్పటికీ పర్యాటకుల సంఖ్యలో ఊహించిన పెరుగుదల కనిపించడం లేదు. లుంబినీ విమానాశ్రయం నుంచి అంతర్జాతీయ విమానాలు క్రమం తప్పకుండా నడిస్తే విదేశీ పర్యాటకుల రాక పెరుగుతుందని విమానయాన, పర్యాటక రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. అయితే భారత్ తన గగనతలం గుండా విమానాలు పశ్చిమ దిశగా వెళ్లేందుకు నిరాకరించిందని నేపాలీ అధికారులు చెబుతున్నారు.

దీని ప్రకారం చూస్తే గౌతమ బుద్ధ విమానాశ్రయానికి చేరుకోవడానికి విమానాలేవీ భారతదేశం మీదుగా ప్రయాణించలేవు. చిన్న విమానాలకు మాత్రమే మినహాయింపు ఉంది. గత ఏడాది డిసెంబర్‌లో భారత్, చైనా సైన్యాల మధ్య ఘర్షణ జరిగింది. గౌతమబుద్ధ విమానాశ్రయం ట్రాఫిక్ కోసం తెరిచిన ఏడు నెలలకే ఈ ఘటన జరిగింది. ఇందులో రెండు వైపుల సైనికులు చనిపోయారు. కాగా ఖాట్మండు విమానాశ్రయం ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. 2015లో సంభవించిన శక్తివంతమైన భూకంపం కారణంగా దీనిని కొంతకాలం మూసివేశారు. పోఖ్రాలోని మూడో అంతర్జాతీయ విమానాశ్రయం కూడా లుంబినీ తరహా సంక్షోభాన్నే ఎదుర్కొంటోంది. పోఖ్రాలో అన్నపూర్ణ పర్వతాల అద్భుతమైన దృశ్యాలు కనువిందు చేస్తాయి. వీటిని చూసేందుకు ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుంటారు. ఈ ఏడాది జనవరిలో కొత్తగా నియమితులైన నేపాల్ ప్రధానమంత్రి పుష్ప కమల్ దహల్ ప్రచండ ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించారు.

# బుగ్గారంలో పిఎసిఎస్ ఏర్పాటు చేయండి

**మంత్రి కొప్పుల ఈశ్వర్ కు చుక్క గంగారెడ్డి విజ్ఞప్తి**



**బుగ్గారం / జగిత్యాల జిల్లా అక్టోబర్ 05 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో రైతుల సౌకర్యార్థం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) ఏర్పాటు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ ను గురువారం ప్రముఖ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి కోరారు. గురువారం ఆయన కరీంనగర్ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కొప్పుల ఈశ్వర్ ను కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు. గతంలో కూడా పలు సార్లు విజ్ఞప్తి చేసిన విషయంపై మంత్రితో మాట్లాడారు. బుగ్గారం మండల రైతులు రైతు ఋణాల కోసం ధర్మపురి వెళ్లడానికి అనేక రకాల కష్ట – నష్టాలకు గురి అవుతున్నారని ఆయన మంత్రికి వివరించారు. బుగ్గారంలో పిఎసిఎస్ ను ఏర్పాటు చేసినట్లు అయితే ఈ ప్రాంత రైతులు, ప్రజలు పలు రకాల లబ్ధి పొందేందుకు, వారి అవసరాలు తీర్చుకునేందుకు సులువుగా ఉంటుందని ఆయన మంత్రికి సూచించారు. పిఎసిఎస్ ఏర్పాటుతో ఈ ప్రాంత వాసుల గుండెల్లో జీవితాంతం మంత్రి కొప్పుల ఈశ్వర్ నిలిచి పోతారని చుక్క గంగారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# పేదల పక్షపాతి “కాకా”

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల అక్టోబర్ 05 (ప్రజామంటలు):** పేదల కోసం జీవితకాలం పోరాడిన వ్యక్తి గడ్డం వెంకటస్వామి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. మాజీ కేంద్రమంత్రి మాజీ సి డబ్ల్యూ సి సభ్యులు కాంగ్రెస్ పార్టీలోనే అత్యంత సీనియర్ నాయకులైన గడ్డం వెంకటస్వామి 94 జయంతి సందర్భంగా ఈరోజు కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో కాకా వెంకట స్వామికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ.... పేదల కోసం పోరాడి 80 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించిన ఘనత దేశంలో వెంకటస్వామికి దక్కుతుందన్నారు. అలాగే కార్మికుల కోసం తన జీవితాన్ని ధారపోశారన్నారు. కార్మికులకు ఈపీఎఫ్ సదుపాయం వైద్య సదుపాయం తదితరాలు కల్పించడం కోసం అహర్నిశలు కృషి చేశారని అన్నారు సింగరేణి కార్మికులకు ఏరియర్స్ తో కూడినబోనస్ ఇప్పించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావుతో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు ఎంఏ నయిం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహీపాల్ రెడ్డి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, ముక్కెర రాజేష్, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో “కాకా” జయంతి

**ధర్మపురి అక్టోబర్ 05 (ప్రజామంటలు):** వెంకటస్వామి (కాక) జయంతిని గాంధీ విగ్రహం వద్ద బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.... సామాజిక ఆర్థిక సమానత్వం పట్ల పోరాడి పేదలందరికీ నిలువ నీడనిచ్చిన గొప్ప నాయకుడు కాకా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బెజ్జారపు లవన్. జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దొనకొండ నరేష్, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి తిరుమందాసు సత్యనారాయణ, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు గాజు భాస్కర్, అప్పులేష్, స్తంభంకాడి శ్యామ్, అప్పం శీను, బండారి గణేష్, సుంకే మధు, అజయ్, తదితరులు పాల్గొన్నారు.



# హుస్నాబాద్ అభివృద్ధి చెందాలంటే బీజేపీ జెండా ఎగరాలి

**కొత్తకొండ వీరభద్రుడి సన్నిధిలో ప్రారంభమైన పల్లెపల్లెకు బిజెపి**

**గడప గడపకు జెఎస్ఆర్**

**వీరభద్రస్వామి కొత్తకొండ మండలం బీజేపీతోనే సాధ్యం**

**జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు**



**భీమదేవరపల్లి అక్టోబర్ 05 (ప్రజామంటలు):** మండలంలోని కొత్తకొండ వీరభద్రుడి సన్నిధిలో పల్లె పల్లెకి బీజేపీ–గడప గడపకు జెఎస్ఆర్ కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, మండల బీజేపీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అట్టహాసంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కొత్తకొండ గ్రామంలో గడప గడపకు తిరుగుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. అన్ని వనరులు కలిగిన కొత్తకొండను మండలంగా ప్రకటించడానికి ఎందుకు ముందుకు రావడం లేదో ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానికేతరుడైన ఎమ్మెల్యే హుస్నాబాద్ పై సవతి తల్లి ప్రేమను వలకబోస్తున్నాడనీ దుయ్యబట్టారు. కొత్తకొండ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. కొత్తకొండ దేవస్థానానికి రెండుకోట్ల ఆదాయం వస్తేనే సీఎం కేసీఆర్ ను ఇక్కడికి తీసుకు వస్తా అనడం గమనార్హం అని అన్నారు. వారం రోజుల్లో కొత్తకొండ మండలానికి గెజిట్ నోటిఫికేషన్ తీసుకురావాలని, లేకపోతే ఎమ్మెల్యేను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరించారు. బిఆర్ఎస్ అనుచరులకు మాత్రమే దళితబంధు, గృహలక్ష్మి, బీసీబంధు ఇస్తున్నారని అన్నారు. ఈసారి హుస్నాబాద్ నియోజకవర్గంలో బిజెపికి అవకాశం ఇస్తే కొత్తకొండను మండలాన్ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు పైడిపల్లి పృధ్విరాజ్, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్, ఊసకోయిల ప్రకాష్, ప్రధాన కార్యదర్శి గోదల సంపత్, శ్రీరామోజు శ్రీనివాస్, దొంగల వేణు, ఉప్పుల కుమారస్వామి, అంబీర్ కవిత, మీస మహేష్, పిల్లి రవీందర్, జనగాని కుమార్, కంకల సదానందం, తిరుపతమ్మ, బండారి కరుణాకర్, పెద్ది శివ, గోపగాని లింగయ్య, మాధవి, అరుణ్, జిర్ర సతీష్, సోప్పరి నవీన్, సింగం రాజేందర్, పయ్యావుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కోరుట్ల ఆసుపత్రిని ప్రారంభించనున్న

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు**



**కోరుట్ల అక్టోబర్ 05 (ప్రజామంటలు):** నేడు కోరుట్ల లో వంద పడకల ఆసుపత్రి భవనాన్ని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. 100 పడకలు గల ఆసుపత్రిని 16.80 కోట్ల రూపాయలతో నిర్మించిన భవనాన్ని ఈ నెల 6న మధ్యాహ్నం 2:00 గంటలకు మంత్రి ప్రారంభోత్సవం చేస్తారని, అనంతరం మినీ స్టేడియంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆడబిడ్డలకు ప్రభుత్వ కానుక ‘బతుకమ్మ చీరలు’



**హుస్నాబాద్ అక్టోబర్ 05 (ప్రజామంటలు):** సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ చీరలను మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజిత, కౌన్సిలర్ బోజు రమ తో కలిసి మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు. అనంతరం శివాజీ నగర్, గోదాం గడ్డలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. చైర్ పర్సన్ మాట్లాడుతూ హుస్నాబాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడబిడ్డలకు ప్రభుత్వ కానుకగా బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ సూచన మేరకు మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశామన్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ భారతదేశంలో ప్రతి ఏటా ఏ రాష్ట్రంలో లేని విధంగా కోటి మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తున్నారని మహిళలు ఎంతో సంతోషిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు ఎండి అయూబ్, శంకర్ రెడ్డి,వార్డ్ ఆఫీసర్లు, మెప్మా ఆర్పీలు శ్రీలత, అరుణ, వార్డు మహిళలు పాల్గొన్నారు.

# అతీగతీ లేని కట్కాపూర్-ఆలూర్ కొట్టుకుపోయిన రోడ్డు

**ప్రభుత్వాధికారులకు విన్నవించుకొన్నా ఫలితం లేదు**



**రాయికల్ అక్టోబర్ 05 (ప్రజామంటలు):** జగిత్యాల నియోజకవర్గం లోని రాయికల్ మండలం రాయికల్–వీరాపూర్ –ఆలూర్ వెళ్లే దారిలో భారీ వర్షాలతో టర్నింగ్ వద్ద రోడ్డు పూర్తిగా కొట్టుకపోయి, వాహనాలకే కాకుండా, నడిచి వెళ్ళే వారికి కూడా ఇబ్బందులుగా మారిందని బిజెపి నాయకులు పడాల తిరుపతి విమర్శించారు. ప్రభుత్వాధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకొన్నా ఫలితం లేదన్నారు. ఆ దారి గుంట వెళ్లే కట్కాపూర్ ఆలూరు రాజానగర్, ధావన్ పల్లి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. భారీ వర్షాలు కురిసి రోడ్లు తెగి మూడు నెలలైనా అధికారులు పట్టించుకోకపోవడంతో అదే మార్గం గుండా వెళ్లే భారీ వాహనాలు, స్కూల్ బస్సులు ప్రమాదానికి గురి అయ్యే పరిస్థితిలు ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు రోడ్ల దుస్థితిని గమనించి త్వరలో రోడ్లను బాగు చేసి వినియోగంలోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

# కొనసాగుతున్న భాగవత సప్తాహం



**జగిత్యాల రూరల్ అక్టోబర్ 05 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రానికి సమీపంలోని తాటి పెల్లి సురభి గోషాలలో 108 మంది భక్తులతో ఊటూరి అశోక్ బాబు, రమాదేవి దంపతులు లోక కళ్యాణార్థం ప్రారంభించిన, భాగవత సప్తాహ, పారాయణం గురువారం నాలుగో రోజుకు చేరింది. భక్తులు ఉదయం ఆరు గంటల నుండి గోశాలకు చేరుకొని పారాయణం చేస్తున్నారు. మాతలు పారాయణంలో లీనమై పారాయణం చేయడం కనిపిస్తుంది. తొలుత శ్రీకృష్ణ ఆలయంలో పూజలు సలిపి పారాయణం కొనసాగిస్తున్నారు. ఈనాటి కార్యక్రమంలో నిర్వాహకులు అశోక్ బాబు ,రమాదేవి, ఓంకారనాథ్ ,నవత, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# బీడీ కార్మికులందరికి జీవన భృతి రూ. 2,016 ఇవ్వాలి..



**ఐఎఫ్‌టియూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిద్దే నరేందర్ డిమాండ్**

**కోరుట్ల అక్టోబర్ 05 (ప్రజామంటలు):** ప్రగతిశీల బీడీ వర్క్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక కోరుట్లలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేయడం జరిగింది. డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం ఆర్డిఓకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిద్దె నరేందర్ మాట్లాడుతూ.... జగిత్నాల జిల్లాలో గల బీడి పరిశ్రమలో సుమారు లక్ష మంది కార్మికులున్నారు. ఇతర కార్మికుల వేతనాల కంటే అతి తక్కువగా బీడీ కార్మికుల వేతనాలున్నాయి. ఈ పరిశ్రమలో బీడీలు చుట్టే కార్మికులకు చేతినిండా పని లేదు. సగం పని మాత్రమే దొరుకుతుంది. నెలలో సగం రోజుల పని కూడా దొరకడం లేదు. కొన్ని బీడి ఫ్యాక్టరీలలో నెలలో 4 రోజుల నుండి 10 రోజుల లోపుగానే పని దినాలు ఇస్తున్నారు. ఈ పరిస్థితులలో దిన దినగండంగా బీడీ కార్మిక కుటుంబాలు గడవడం తలకు మించిన భారమైంది. అదే విధంగా బీడి ప్యాకింగ్ చేసే కార్మికులకు ఉత్పత్తి తగ్గడం వల్ల చేతి నిండా పని లేదు. పని దినాలు తగ్గాయి. అందువల్ల వేతనాలు సగానికి పైగా తగ్గాయి. కుటుంబం గడవడం కష్టంగా మారింది. నెల సరి జీతాల ఉద్యోగుల వేతనాలు కూడా తక్కువగా వున్నాయి. బీడి కార్మికులకు కనీస జీవనం గడపడానికి ప్రస్తుతం ఎంత పని అయితే దొరుకుతుందో, పని దినాలు కల్పించబడుతున్నాయో వాటికి వచ్చే వేతనాలకు చేదోడు వాదోడుగా ఆసరాగా ఎలాంటి షరతులు, అంక్షాలు లేకుండా ప్రతి ఒక్కరికి నెలకు జీవన భృతిగా ఇస్తున్న రూ. 2,016 లను అందరికి ఇవ్వాలని కోరుచున్నాము. ప్రస్తుతం ప్రభుత్వ రంగం, ప్రయివేట్ చేస్తున్న వారందరికి ఉద్యోగ విరమణ వయస్సు కనీసం 58 సం.లు గా వుంది.

ఈ వెలుగులోనే రంగాలల్లో పని బీడి పరిశ్ర మలో పని చేస్తున్న వారికి 58 సం.ల వరకు జీవన భృతిని చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము. జీవన భృతి రాని కార్మికులందరిని నెలసరి ఉద్యోగులకు, టేకేదార్లుకు, బీడి ప్యాకింగ్ కార్మికులందరికి ఎలాంటి షరతులు, అంక్షాలు లేకుండా జీవన భృతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంల్ నాయకులు, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# టిఎస్ ఎస్‌పిడిసిఎల్ లో జూనియర్ లైన్మెన్ ఉద్యోగం సాధించిన ధరావత్ తిరుపతి

**అభినందించిన కళాశాల యాజమాన్యం**



**హుస్నాబాద్ అక్టోబర్ 05 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలోని స్థానిక అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాలకు చెందిన ధరావత్ తిరుపతి అనే విద్యార్థి ఇటీవల టిఎస్ ఎస్‌పిడిసిఎల్ ప్రకటించిన జూనియర్ లైన్మెన్ ఉద్యోగ అభ్యర్థుల జాబితాలో ఉద్యోగం సాధించినట్లు అపోలో వొకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గణేష్ వేముల తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.... ఇంతకు ముందు వారు కళాశాల నుండి వెటర్నరీ అసిస్టెంట్ డాక్టర్లుగా ఆరుగురు మరియు జూనియర్ లైన్మెన్ గా ఇద్దరు విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగం సాధించినట్లు వృత్తి విద్య కోర్సులతో విద్యార్థులు త్వరగా ఉద్యోగాలు సాధించి జీవితం స్థిరపడడానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం మమత, ప్రవీణ్, రాజేంద్రప్రసాద్, సుజాత, అఖిల అధ్యాపకేతర బృందం శేఖర్, అరుణ పాల్గొన్నారు.

prajamantalau daily pages (06-10)_times of varha main (13-2).qxd 10/5/2023 11:00 PM Page 5



# కలెక్టర్ కార్యాలయం ఎదుట కదం తొక్కిన ఆశా వర్కర్లు

### ఉద్రిక్తతల నడుమ నాయకుల అరెస్ట్..
### స్టేషన్ ఎదుట బైఠాయించిన ఆశా వర్కర్లు





**భీమదేవరపల్లి/ హనుమకొండ సెప్టెంబర్ 05 (ప్రజామంటలు):** ఆశావర్కర్లను తమ సమస్యలు పరిష్కారించాలని గురువారం ఆశా వర్కర్లు కలెక్టర్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా చేపట్టారు. సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో వందలాదిమంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ముట్టడికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ధర్నాకు అనుమతి లేదంటూ పోలీసులు స్పష్టం చేయగా, తమ సమస్యలను చెప్పుకోవడానికి ఎవరి అనుమతి కావాలని ఆశావర్కర్లు ప్రశ్నించారు. పోలీసులు, ఆశావర్కర్ల మధ్య తోపులాట జరిగింది. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి తో సహా 200 మంది ఆశాలను అరెస్ట్ చేసి సుబేదారి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ చేసిన నాయకుల్ని విడుదల చేయాలని లేదంటే ఇక్కడి నుంచి కదిలేది లేదని ఆశాలు పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడు తూ ఆశాల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## జమ్మికుంటలో 'కాకా' జయంతి వేడుకలు



**జమ్మికుంట అక్టోబర్ 05 (ప్రజామంటలు):** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ పార్లమెంటు సభ్యులు స్వర్గీయ గుడిసెలు వెంకటస్వామి (కాకా) జయంతి సందర్భంగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు ల ఆద్వర్యం లో వెంకటస్వామి కాకా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న మరియు జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య లు మాట్లాడుతూ.... గుడిసెలు వెంకటస్వామి గారు పార్లమెంటు సభ్యులుగా, కేంద్ర మంత్రివర్యులుగా, అప్పటి ఆంధ్రప్రదేశ్ మంత్రి వర్గంలో పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులుగా పనిచేసిన సమయంలో ఎనలేని సేవలు చేశారని కేంద్రంలో కార్మిక శాఖ మంత్రి వర్యులుగా పనిచేసిన సమయంలో కార్మికులకు పెన్షన్ విదానాన్ని అమలు పరిచిన ఘనత వెంకటస్వామి గారికే దక్కుతుందని అలాగే ప్రత్యేక తెలంగాణ కోసం మొట్టమొదటి సారిగా పోరాటం చేసిన ఘనత తనకే దక్కుతుందని ఈ సందర్భంగా కొనియాడారు.తను అనారోగ్యంగా ఉన్నప్పుడు కూడా ప్రత్యేక తెలంగాణ కోసమే ఆరాటపడ్డాడని ఈ సందర్భంగా నాయకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ సలీం పాష, జిల్లా ఎన్ఎస్‌యూఐ ఉపాధ్యక్షులు ఎండి ఇమ్రాన్, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షులు వాసాల సుదీర్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, పోతిరెడ్డి మల్లయ్య, ఎండి సలీం, మాజీ జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బుర్ర కుమార్, మాజీ పట్టణ బిసి సెల్ అధ్యక్షులు, యగ్గని శ్రీనివాస్, చిన్నింటి నాగేంద్ర,మాజీ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు పోతుల శ్రీనివాస్, జమ్మికుంట పట్టణ మాజీ ఎస్సి సెల్ అధ్యక్షులు చిలువేరు రాజమౌళి, కాంగ్రెస్ నాయకులు గుర్రపు మురళి,మడిపెల్లి అశోక్, మొలుగూరి సమ్మయ్య, లింగంపల్లి లింగారావు,మైసా సురేష్,బోళ్ళ కుమార్, క్రిష్ణ మోహన్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మైనారిటీ తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పీఆర్సీ ని స్వాగతిస్తున్నాం

### రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గంగరాజం



**జగిత్యాల అక్టోబర్ 05 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పీఆర్సీని తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జగిత్యాల జిల్లా పక్షాన స్వాగతిస్తున్నామని ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎల్లా గంగరాజం అన్నారు. గురువారం జిల్లా పెన్షనర్ భవనంలో జిల్లాలోని 8 శాఖల అధ్యక్ష, కార్యదర్శులతో సమావేశం నిర్వహించి పలు తీర్మానాలను చేశారు. ఈ సందర్భంగా గంగరాజం మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పీఆర్సీని స్వాగతిస్తున్నామని ఐఆర్ 5 శాతం ప్రకటించడం బాధాకరమన్నారు. ఐఆర్ ను 15 శాతం ఇవ్వాలని ఉద్యోగులు, పెన్షనర్ల హెల్త్ స్కీమ్ ను ఉద్యోగ, పింఛన్ దారుల భాగస్వామ్యంతో కల్పించాలని కోరారు. కమ్యూటేషన్ వాల్యూ ఆఫ్ పెన్షన్ పీరియడ్ ను 15 ఏండ్ల నుంచి 12 ఏండ్లకు తగ్గించాలని కోరారు. 398 రూపాయల వేతనంపై పనిచేసిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరి చేయాలని గంగరాజం కోరారు. ఈ కుబేర్లో పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని మూడు డి.ఏ లను వెంటనే ప్రకటించాలని గంగరాజం కోరారు. ఈ డిమాండ్లు నెరవేరని తరుణంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని గంగరాజం హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కరభూజ రవీందర్, కోశాధికారి మల్లికార్జున్ తోపాటు కార్యవర్గ సభ్యులు ఎనిమిది శాఖల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ను అడ్డుకుంటాం



**కోరుట్ల అక్టోబర్ 05 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి పూదరి నిశాంత్ కార్తికేయ ఆదేశాలు మేరకు రేపు కోరుట్ల కు వంద పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావును అడ్డుకుంటామని జిల్లా కన్వీనర్ ఎండీ. ముజాహిద్ ఒక పత్రిక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... హరీష్ రావు ఏ ముఖం పెట్టుకొని కోరుట్ల కి వస్తున్నారని, హెల్త్ మినిస్టర్ హరీష్ రావు ఆశ వర్కర్లకు న్యాయం చేయని మీ ప్రభుత్వం కల్ల, బొల్లి మాటలు చెప్తూ ఆశ వర్కర్లను నిలువునా ముంచిందని కరోనా సమయంలో కుటుంబంలో తండ్రికి కరోనా వస్తే కొడుకులు బిడ్డలు బంధువులు ఎవరు దగ్గరకు వెళ్లలేని సమయంలో ఆశ వర్కర్లు. వారి కుటుంబాలను తమ ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజలకు సేవలు అందజేశారు. ప్రజాసేవకే అంకితమైన ఆశా వర్కర్ల, అది గ్రహించి వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆశా వర్కర్లకు అవార్డు ఇచ్చింది అలాంటి ఆశ వర్కర్లకు వేతనాలు పెంచాలని ఆర్థికంగా కుటుంబపరంగా ప్రభుత్వం తరపున భరోసా కల్పించి. ప్రస్తుతం 9785 రూ?లుగా ఉన్న వేతనాన్ని 18 వేల రూపాయ లుగా పెంచి ప్రమాదభీమా 5లక్షల రూ?లు ఇవ్వాలని బహుజన సమాజ్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. బహుజన్ సమాజ్ పార్టీ ఆశ వర్కర్ల అండాతో కచ్చితంగా హెల్త్ మినిస్టర్ హరీష్ రావు ని అడ్డుకుంటాం. ఆశా వర్కర్లకు న్యాయం చెయ్యలేని మీ ప్రభుత్వం మీరు ఏ మొఖం పెట్టుకొని కోరుట్ల కి వస్తారని బహుజన్ సమాజ్ పార్టీ దీనిని తీవ్రంగా ఖండిస్తోంది. ఆశ వర్కర్లకు న్యాయం జరగకపోతే రేపు పెద్ద ఎత్తున బహుజన్ సమాజ్ పార్టీ ఆందోళనకు దిగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మహిళా కన్వీనర్ న్యాయవాది జాగర్ల రోజా రాణి. కోరుట్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శనిగరపు ప్రశాంత్, కోరుట్ల మండల అధ్యక్షుడు మారంపల్లి శ్రీధర్, కోరుట్ల పట్టణ ఉపాధ్యక్షురాలు న్యాయవాది శ్రావణ్య దీప, కోరుట్ల ప్రధాన కార్యదర్శి బొల్లె అక్షయ్, రాజేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎంఎల్సీ కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట అక్టోబర్ 05 (ప్రజామంటలు):** జమ్మికుంట పట్టణం మరియు మండల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో ముదిరాజ్ మరియు బెస్త సంఘ భవనాలకు భూమి పూజ చేశారు. అనంతరం పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ పక్కన గీత కార్మిక సంక్షేమ సంఘం కొరకు భూమి పూజ చేశారు అనంతరం మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో రజక కులస్తుల కొరకు అత్యాధునిక దోబీ ఘాట్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.... అన్ని వర్గాలకు అండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నదని అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ ను భారీ మెజార్టీతో గెలిపించి రాష్ట్రంలో మరొకసారి అధికారంలోకి వచ్చే విధంగా మనం ముందుకు పోవాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఆశీస్సులతో మీ ఆశీర్వాదం తీసుకుంటూ మీ ముందుకు వచ్చానని ఒక అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని ఎమ్మెల్సీ అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, వైస్ చైర్మన్ స్వప్న కోటి పలువురు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీ స్కీమ్‌లతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం 'గ్యారంటీ'



**జగిత్యాల అక్టోబర్ 05 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ స్కీమ్ లతో తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం గ్యారంటీ అని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు ఆదేశాల మేరకు గురువారం మహిళా కాంగ్రెస్ బాధ్యులు, సభ్యులకు కాంగ్రెస్ గ్యారంటీ స్కీమ్ లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్కీమ్ ల పోస్టర్ లను ఆవిష్కరించారు. అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ.... కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేసి, రాజకీయ లబ్ధిపొందే కుట్రకు తెరలేపాయన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారం లోకి రానీయకుండా చూడడమే లక్ష్యంగా బిజెపి, బీఆర్ఎస్ చేస్తున్న కుట్రలను తెలంగాణ సమాజం తిప్పికొట్టాలసిన అవసరం ఉందన్నారు. సోనియా గాంధీ 6 గ్యారంటీ లను ప్రకటించి అధికారంలోకి రాగానే అమలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి జిల్లాలో కాంగ్రెస్ గెలుపు, రాష్ట్రం లో పార్టీ ని అధికారం లోకి తీసుకువచ్చేందుకు కాంగ్రెస్ శ్రేణులు సంసిద్ధులు కావాలని, ప్రధానంగా మహిళా లోకాన్ని చైతన్యపరిచ్చేందుకు మహిళా కాంగ్రెస్ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో మహిళా కాంగ్రెస్ బాధ్యులు గోపి మాధవి, భూక్యా సరళ సంధ్య, రమ్య, సహారా అంజూమ్, మమత, సరిత, లావణ్య, రూప, సౌజన్య, వినూత్న రెడ్డి తదితరులున్నారు.

## కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో క్రీడా విప్లవం

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల అక్టోబర్ 05 (ప్రజామంటలు):** పట్టణ వివేకానంద మినీ స్టేడియంలో క్రీడాకారులకు సీఎం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. యువతరానికి సీఎం కేసీఆర్ కానుక,రాష్ట్ర వ్యాప్తంగా విలువైన 18వేల కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీ. దాదాపు 100 కోట్ల రూపాయల కు పైగా కేటాయించి, యువత భవిత కోసం విలువైన క్రీడా సామాగ్రిని అందిస్తున్న సీఎం కేసీఆర్. కెసిఆర్ స్పోర్ట్స్ కిట్ లో క్రికెట్, వాలీబాల్, టెన్నికాయిట్ జిమ్ సామాగ్రి తో కలుపుకొని 23 క్రీడా భాగాల స్పోర్ట్స్ మెటీరియల్. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా నేటి వరకు యువత, క్రీడాకారుల కోసం అమలుకాలేదు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం యువత కోసం గొప్ప స్కీం కు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే 18 వేలకు పైగా గ్రామీణ క్రీడా ప్రాంగణాల నిర్మాణంతో దేశంలో కొత్త చరితకు నాంది. రాష్ట్ర విభజనకు ముందు తెలంగాణ క్రీడా కారులకు ఆదరణ కరువు. కేసీఆర్ పాలనలో తెలంగాణ లో క్రీడా విప్లవం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాల పంట పండిస్తున్న క్రీడాకారులు. క్రీడలతో మానసిక శారీరక ఉల్లాసం..స్నేహ భావం పెంపొందుతుంది. తెలంగాణ ఆచరిస్తున్నది దేశం అనుసరిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ అనిల్, కౌన్సిలర్ లు చుక్క నవీన్, కూతురు రాజేష్, కప్పల శ్రీకాంత్, డిఈ రాజేశ్వర్, డివై ఎస్ ఒ కొరుకంటి రవి కుమార్, పెట పడాల విశ్వప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, నాయకులు సింగ రావు, కూతురు శేకర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న వార్డు సభ్యుడు గురుజల బుచ్చిరెడ్డి



**గొల్లపల్లి అక్టోబర్ 05 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలో కురుమ పల్లె 11వ వార్డు లో నివాసం ఉంటున్న ముత్త లక్ష్మి వయసు 40 సంవత్సరాలు పుట్టుకతోనే ఒక చేయి వికలాంగురాలు ప్రభుత్వం ఇచ్చే పింఛన్ ద్వారా ఆధారపడి జీవిస్తూ ఉంటుంది కథ కొద్ది రోజుల క్రితం నిత్యవసర సరుకులు కొనుక్కొని రావడానికి వెళ్లి వస్తున్న మార్గమధ్యంలో ప్రమాదవశాత్తు జారి పడటంతో ఇంకో చేయి ఫ్రాక్చర్ కావడంతో వార్డు ప్రజలు నా దృష్టికి తీసుకురావడంతో నా వంతు సహాయం కింద వారికి ఒక 25 కి బియ్యం బస్తా ఈ విషయాన్ని నా మిత్రులకు తెలుపగా వారి సహకారంతో లక్ష్మికి 5,000 ఆర్థికసాయం ఇవ్వడంతో పాటు ఇంకా ఎవరైనా ఈమెకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యకరములో దాతలు నల్ల సతీష్ రెడ్డి, శ్రీనివాస్, సజ్జనపు అశోక్, పడాల జలంధర్, చౌటపల్లి తిరుపతి లకు, సహకరించిన వారందరికీ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ కు వినతి పత్రం

### అందజేసిన జిల్లా పంచాయత్ రాజ్ శాఖ లోని టెక్నికల్ టీమ్



**జగిత్యాల అక్టోబర్ 05 (ప్రజామంటలు):** పంచాయత్ రాజ్ శాఖలోని టెక్నికల్ వ్యవస్థలో పని చేస్తున్న జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ లు మరియు గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు పేస్కేల్ జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఈరోజు జెడ్పీ క్యాంప్ కార్యాలయంలో జిల్లా జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ కు వినతి పత్రం అందజేశారు. ఇందున జెడ్పీ చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ వారి సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మరియు రాష్ట్ర కమిటీ సంయుక్త ప్రెసిడెంట్ రమేష్, పి. సంతోష్, శ్రీధర్, కార్యదర్శి గాలిపెల్లి సాంబశివ, తదితరులు పాల్గొన్నారు.

## ముత్తారం త్రికూటేశ్వర ఆలయంలో మృత్యుంజయ హోమం,అన్నదానం



**భీమదేవరపల్లి అక్టోబర్ 05 (ప్రజామంటలు):** మండలంలోని ముత్తారం గ్రామంలో కాకతీయులు నిర్మించిన అతి ప్రాచీన త్రికుటేశ్వర ఆలయ ప్రాంగణంలో బుధవారం "మహా మృత్యుంజయ హోమం" నిర్వహించారు. స్వామికి ప్రాతఃకాలంలో పంచామృతాలతో అభిషేకము ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమము అనంతరం ముల్కనూర్ గ్రామానికి చెందిన గన్ను కృష్ణ మూర్తి- పద్మ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని శ్రీ సిద్దేశ్వర ట్రస్ట్, ఆలయకమిటీ సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏనుగు వెంకట సురేందర్ రెడ్డి సత్యవతి దంపతులు, ఏనుగు ధర్మారెడ్డి దంపతులు, ఏనుగు రామిరెడ్డి, చక్రపాణి, శ్రీకాంత్, కవిత చంద్రశేఖర్, ఉమాపతి, ఆలయ అర్చకులు చక్రాచారి, హరీష్ చారి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా మెడికల్ కళాశాలలో నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమం..




**జగిత్యాల అక్టోబర్ 05 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మెడికల్ కళాశాలలో నూతన విద్యార్థుల స్వాగత కార్యక్రమం (ఇండక్షన్ సెరోమని) -2023 కార్యక్రమంలో పాల్గొని మెడికల్ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శివరాం ప్రసాద్, సూపరిండెంట్ డా. రాములు వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్ ఎస్ ఖాద్రి, డాక్టర్ రఘు, వివిధ విభాగాల హెచ్ఓడీలు, ప్రొఫెసర్ లు, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ లు, విద్యార్థులు, తల్లి దండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం ఆడపడుచులకు అందించే బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల అర్బన్ మండల మోతే గ్రామంలో ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.**

## చలిగల్ వ్యవసాయ మార్కెట్‌లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్



**జగిత్యాల అక్టోబర్ 05 (ప్రజామంటలు):** జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్వర్యంలో చల్గల్ లో వ్యవసాయ మార్కెట్ లో 1 కోటి 70 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు, సీసీ కల్లాల ఏర్పాటుకు భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్ దావా వసంత సురేష్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయాన్ని దండగ నుండి పండగలా మార్చిన ఘనత కేసిఆర్ ది. తెలంగాణ రాష్ట్రంలో రైతుల జీవన విధానంలో మార్పు. నియోజకవర్గంలో ఎక్కడా ఒక ఎకరం కూడా ఎండి పోలేదన్నారు. రైతుల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు నిదులు మంజూరు చేశారు. నియోజకవర్గములో గతంలో 23 వేల ఎకరాల్లో పంట సాగు చేస్తే నేడు 66 వేల ఎకరాల్లో పంటసాగు. కర్ణాటక, తమిళనాడు నుండి బియ్యం కావాలని తెలంగాణ నీ కోరుతున్నారు. కేంద్రం వద్ల కొనుగోలు లో అనేక ఇబ్బందులు పెట్టినా తెలంగాణలో ప్రతి గింజా కొన్నాం. దేశంలో ఎక్కడా రెండు సార్లు రుణ మాఫీ ఎక్కడా చేయలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్, మిషన్ కాకతీయతో భూగర్భ జలాల పెరిగి పచ్చదనంతో పల్లెలు కళకళ లాడుతున్నారు. వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి నిరంతర కృషి చేసి రైతులకు సౌకర్యంగా మార్చే విధంగా ఆలోచన చేస్తున్నాం. రైతు పక్షపాతి బిఆర్ఎస్ సర్కార్. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మెన్ నక్కల రాధ రవీందర్ రెడ్డి, ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, పాక్స్ చైర్మన్ లు సందీప్ రావు, మహిపాల్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ అసిఫ్, డిఎం ప్రకాష్, సెక్రెటరీ రాజశేఖర్, సర్పంచ్ గంగనర్సు రాజన్న, ఉప సర్పంచ్ పద్మ తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు పూదరి శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్లు నరేష్, రాజేష్, ఆనంద్ రావ్, సురేష్, గర్వందుల గంగన్న, దమ్మ రాజి రెడ్డి, కొలగాని లచ్చన్న, శారద, దయాల మల్లారెడ్డి, పులిశెట్టి శ్రీనివాస్, గంగాధర్, రాచకొండ విజయ్, నాయకులు సత్యం, పోచమల్లు గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీ లు, ఉపసర్పంచ్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## “సేవారత్న” జాతీయ అవార్డుకు ఎంపికైన వెలుగు రిపోర్టర్ మాడుగుల రాజకుమార్




**భీమదేవరపల్లి అక్టోబర్ 05 (ప్రజామంటలు):** బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ అవార్డుకు ముల్కనూర్ కు చెందిన వి6, వెలుగు రిపోర్టర్ మాడుగుల రాజ్ కుమార్ ఎంపికయ్యారు. బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఏటా జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అతి కొద్ది మంది వ్యక్తులకు వివిధ రకాల కేటగిరీలలో అవార్డులు అందజేయడం జరుగుతుందని అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ అన్నారు. గత 14 సంవత్సరాలుగా వివిధ పత్రిక రంగాల్లో పనిచేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నందుకు గాను హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామానికి చెందిన మాడుగుల రాజ్ కుమార్ ను జాతీయ స్థాయిలో “సేవారత్న అవార్డుకు” ఎంపిక చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ జాతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జాతీయ అవార్డు గ్రహీత మాడుగుల రాజ్ కుమార్ కు ఎంపిక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ.. 14 సంవత్సరాలుగా ఎన్నో మానవీయ కోణంలో కథనాలు రాస్తూ, ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. నేటి సమాజంలో పత్రికా రంగంలో ఎదురవుతున్న సవాళ్ళను ఎదుర్కొని జర్నలిస్టుగా నిలబడమనేది నిత్యం పోరాటమే అని అన్నారు. అలాంటి జర్నలిస్టుల సేవలు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని, ఆ సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేశామని అన్నారు. వచ్చేనెల 15న, ఢిల్లీలో కేంద్ర మంత్రుల చేతుల మీదుగా అవార్డును బహూకరిస్తామని తెలిపారు. కాగా తనను అవార్డుకు ఎంపిక చేసిన రాధాకృష్ణకు, అకాడమీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముక్కెర సంపత్ లకు రాజ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.


## నూతన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి



**తరిగొప్పుల: అక్టోబర్ 05 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో నూతన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ కోసం రేవంత్ రెడ్డి పార్లమెంటులో ఏనాడు కొట్లాడలేదని తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి అని. మరియు ప్రధాన మంత్రి మోడీ చిల్లర మాటలు మాట్లాడుతు తెలంగాణపై విషం కక్కుతున్నాడని ఎమ్మెల్యే ఆరోపించారు. సబ్బండ వర్గాలకు ముఖ్య మంత్రి కేసిఆర్ న్యాయం చేస్తున్నారని దేశంలో తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందని దేశానికి నిదర్శనమే కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అవార్డులేనని అన్నారు, కొత్తగా నిర్మించుకుటున్న మెడికల్ కాలేజీలకు 200 కోట్ల సహాయం చేయాలని ఖబర్దార్ మోడీ, తెలంగాణ ప్రజలే కేటీఆర్ ముఖ్యమంత్రి చేస్తారని దానికి మీరు అవసరం లేదని తెలిపారు. 37వేల ఎకరాలు ఎండిపోయే దశలో ఉన్నందున ముత్తిరెడ్డి నీళ్లపై ఘర్షణ చేశారని ఎవరిపై కోపంతో కాదని మండలంలో 104 కోట్లతో సిస్టర్ ను ప్రాజెక్ట్ నిర్మాణం రాబోతుందని, 30ఎకరాలలో నవోదయ పాఠశాల తుది రూపానికి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ దామెర ప్రభుదాస్, జడ్పిటిసి ముద్దసాని పద్మజా వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ అర్జుల మధుసూదన్ రెడ్డి, డీఈవో రాము, తాసిల్దార్, భాషెట్టి హరిప్రసాద్, ఎస్ ఓ రజిత, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి, జొన్న గొని సుదర్శన్ గౌడ్, వంగ రామరాజు, అర్జుల సంపత్ రెడ్డి, సుంకరి.రాజయ్య, అంకం రాజారాం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ

### ఎంపీపీ నక్క శంకరయ్య



**గొల్లపల్లి అక్టోబర్ 05 (ప్రజామంటలు):** తొమ్మిదిన్నరేళ్ళ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ప్రజా సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లల్లో జెట్ స్పీడ్ వేగంతో దూసుకుపోతుందని, మరోసారి అవకాశం ఇస్తే తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోని అగ్ర పతంలో నిలుపుతామని ఎంపీపీ నక్క శంకరయ్య పేర్కొన్నారు. గురువారం గొల్లపల్లి ఎంపీపీ కార్యాలయంలో ప్రభుత్వం మంజూరు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు క్రికెట్ సామాగ్రిని ఆయా గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులకు ,పలువురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన జెడ్పిటిసి గొస్కుల జలంధర్ తో కలిసి ఎంపిపి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.... మంత్రి కొప్పుల ఈశ్వర్ సహకారంతో గొల్లపల్లి మండలం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడుస్తున్నదని, ప్రజా సంక్షేమ పథకాలు సబ్బండ వర్గాలకు అందేలా కృషి చేస్తున్నదన్నారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఆడపడుచులకు ప్రభుత్వం బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడంతో పాటు కావాల్సిన మౌలికలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి ఫలాలను అందిపుచ్చుకోవాలన్నారు. మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమ పథకాలను త్వరితగతిన మంజూరుకు కృషి చేస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ముస్కు నిషాంత్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ హను మండ్లు, ప్యాక్స్ చైర్మన్ వెంకట మాధవరావు, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు చెవుల రవీందర్, కన్వీనర్ కిష్టంపేట రామచందర్ రెడ్డి, బిఆర్ఎస్వి మండలశాఖ అధ్యక్షుడు తాహసిల్దార్ రవికాంత్, ఎంపీడీవో నవీన్ కుమార్ , ఆర్ఐ రాణి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## విద్యాసాగర్ రావు, హరీష్ రావు కోరుట్ల ప్రజలను ఇంకా ఎంతకాలం మోసం చేస్తారు?

### సూటిగా ప్రశ్నించిన కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల అక్టోబర్ 05 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణంలో గత 5 సంవత్సరాల క్రితం ఎన్నికల్లో గెలిపిస్తే పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం చేస్తానని చెప్పి స్థానిక శాసనసభ్యులు విద్యాసాగర్ రావు ఎన్నికల్లో గెలిచి నేటికీ కూడా నిర్మాణం పూర్తి చేయకుండా కోరుట్ల ప్రజలను మోసం చేస్తున్నాడని దీనికి వత్తాసుగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు ప్రజలను మోసం చేయడంలో తన హస్తం కూడా ఉంది అని నిరూపించుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు నిలదీశారు. రేపు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కోరుట్ల పట్టణంలో పూర్తికాని ఆసుపత్రిని ప్రారంభించడానికి వస్తున్నాడని, ఈ భవన నిర్మాణం పూర్తి కాలేదని, ఇందులో సిబ్బంది నియామకం జరగలేదని, కేవలం ఎన్నికల దృష్టిలో పెట్టుకొని మరోసారి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నాడని కావున కోరుట్ల ప్రజలుకె విద్యాసాగర్ రావు హరీష్ రావు లను నిలదీయాలని జువ్వాడి కృష్ణారావు అన్నారు. వైద్యం కోసం ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని డెంగ్యూ మలేరియా తదితర సిజనల్ వ్యాధులకె ప్రజలు లక్షల్లో ఖర్చు చేయాల్సిన దౌర్భాగ్యం కోరుట్ల నియోజకవర్గం లో స్థానిక ఎమ్మెల్యే అసమర్ధత వల్ల ఏర్పడింది అని కృష్ణారావు అన్నారు కోరుట్ల పట్టణంలో నిర్మాణం పూర్తి కాకుండా ప్రారంభం చేయాలి అనుకున్న కార్యక్రమం వెంటనే రద్దు చేసుకొని పూర్తి స్థాయి నిర్మాణం చేసి సిబ్బంది నియామకం చేశాకనే ఆసుపత్రి ప్రారంభం చేయాలి అని జువ్వాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో తిరుమల గంగాధర్, ఎంఏ నయిం, పెరుమాండ్ల సత్యనారాయణ, ఏలేటి మహిపాల్ రెడ్డి, రిజ్వాన్, ముక్కెర రాజేష్. శశి. షోయెబ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బందులో మండల అధ్యక్షుడు, ప్రజా ప్రతినిధుల వసూళ్ల పర్వం



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 05 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండల్ యామాపూర్ గ్రామానికి చెందిన ఆలేపు లక్ష్మి (హ్యాండ్ క్యాప్డ్) బీసీ బందుకు హార్వులైతే వారికి బీసీ బందు వచ్చిందని పిలిచి అవమానించిన మండల అధ్యక్షుడు ఈ మధ్యకాలంలో జరిగిన బీసీ బందు కార్యక్రమంలో ఆలేపు లక్ష్మి అనే (హ్యాండ్ క్యాప్డ్ ) వికలాంగురాలు అయినా వ్యక్తిని స్టేజ్ మీది నుండి దురుసుగా ప్రవర్తిస్తూ నిన్ను ఎవరు రమ్మన్నారని తోసి వేయడం జరిగింది. ఆమె చేసిన తప్పేంటి ఆమె బీసీ బందుకు అనర్హు రాల, ఒక వికలాంగు రాలిని పట్టుకొని ఇలా అవమానించడం ఎంతవరకు సమంజసం వికలాంగురాలని చూడకుండా ఆమె వద్ద నుండి 50 వేలు డిమాండ్ చేయడం ఎంతవరకు సమంజసం. ఆమెకు తక్షణమే బీసీ బందు వచ్చినటువంటి లక్ష రూపాయల చెక్కును ఆలెపు లక్ష్మికి ఇవ్వాలని సుంకిటి విజయ్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు తెలిపారు.



## ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు బైక్ ర్యాలీతో టిఆర్ఎస్ కార్యకర్తల స్వాగతం

**సైదాపూర్ అక్టోబర్ 05 (ప్రజామంటలు):** సైదాపూర్ మండలంలోని ఎలా బోతారం గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. సైదాపూర్ కు చేరుకొని అనంతరం పార్టీ కార్యాలయన్ని ప్రారంభించి, మండల పరిషత్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీచేసి, రాయికల్ తండాలో నూతన గ్రామపంచాయతీ భవనం ఎస్టి కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన చేసి, బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నియోజకవర్గంలోనే సైదాపూర్ మండలంలో అన్ని విధాల అభివృద్ధి పరచుకున్నామని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి పరిచేందుకు తన సహాయ సహకారాలు అందిస్తానని ప్రజలందరూ మూడోసారి ముచ్చటగా మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పేరాల గోపాలరావు ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు బిల్లా వెంకట్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొండ గణేష్, ఎమ్మార్వో దూలం మంజుల, సర్పంచులు అక్షయ శ్రీనివాస్, గుండేటి సునీత, బొడిగ పద్మజ, కొమురయ్య, మండల పార్టీ అధ్యక్షులు సోమారపు రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన బొల్లోనిపల్లి ఉప సర్పంచ్



**భీమదేవరపల్లి అక్టోబర్ 05 (ప్రజామంటలు):** మండలంలోని బొల్లోనిపల్లి గ్రామ ఉప సర్పంచ్ బొల్లి కనుకయ్య మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా కనుకయ్యకు, రాజ్ మహ్మద్ కు ప్రవీణ్ రెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఇందులో బొల్లోనిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బొల్లి సుమన్, గౌ. అధ్యక్షులు గోపాల్ రావు, రాంనగర్ గ్రామశాఖ అధ్యక్షులు సయ్యద్ బాషా, కనుకయ్య, కాంతారావు, రాజ్ కుమార్, వెంకటయ్య తదితరులు ఉన్నారు

## అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డ్స్‌కు ఎంపికైన ప్రొ. జ్యోతి రాజా



**సికింద్రాబాద్ అక్టోబర్ 05 (ప్రజామంటలు):** ప్రముఖ మనో శాస్త్రవేత్త ప్రొఫెసర్ జ్యోతి రాజా భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డ్స్ 2023 పురస్కారానికి ఎంపికయ్యారు. సృజన ఆర్ట్ క్రియేషన్స్ హైదరాబాద్ వారు జ్యోతి రాజా ని ఎంపిక చేసినట్లు ప్రకటించారు. న్యూ బోయగూడ లో శ్రీ దీప్తి కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటుచేసి వందలాది మంది విద్యార్థులకు, యువతకు అనేక వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు నిర్వహించి, టీవీ ప్రసార మాధ్య మాల ద్వారా కౌన్సిలింగ్ ఇస్తూ వారికి సరైన దిశా నిర్దేశం చేస్తున్న జ్యోతి రాజా సేవలను గుర్తించామని తెలిపారు. ఈనెల 8న బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగే కార్యక్రమాల్లో ప్రముఖుల చేతుల మీదుగా ఆమెకు పురస్కారం అందజేస్తారని ఫౌండర్ సెక్రెటరీ ఎం. రాజేష్ తెలిపారు.

## 11న పున: ప్రారంభం కానున్న ‘పద్మారావునగర్ పార్కు’



**సనత్ నగర్ అక్టోబర్ 05 (ప్రజామంటలు):** అభివృద్ధి కార్యక్రమల నిమిత్తం కొంతకాలం మూసివేసిన పద్మారావు నగర్ పార్క్ ను ఈ నెల 11వ తేదీన పున: ప్రారంభించనున్నట్లు బీ.ఆర్.ఎస్. పార్టీ పద్మారావు నగర్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్ తెలిపారు. గురువారం కార్పొరేటర్ హేమలత, ఉద్యానవన శాఖ అధికారులతో కలిసి పార్క్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. 26 లక్షల రూపాయల ఖర్చుతో పార్క్ లో యోగ కేంద్రం, నూతన బల్లలు, గార్డెన్, పూల మొక్కల వనం లాంటి పలు అభివృద్ధి పనులను అమలు చేస్తున్నట్లు డీడీ రాజకుమార్ తెలిపారు. పార్క్ లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫర్మర్ కూడా బయటకు తరలించడం కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమం లో రణధీర్, చంద్రశేఖర్, బాలిరెడ్డి, రాజు, రమణ, జగ్గయ్య, అంబిక, అనసూయ, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.



దారం ప్రభాకర్ పుట్టినరోజు జనగామ పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ వద్ద నిరాశ్రయులకు అనాథలకు అన్నదానం. పాల్గొన్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు సిద్ధిరాల చందు కొత్తపల్లి సుధాకర్.

## బీర్పూర్, సారంగాపూర్ మండలాల గ్రామాల్లో బతుకమ్మ చీరలు

**స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**బీర్పూర్/ సారంగాపూర్ అక్టోబర్ 05 (ప్రజామంటలు):** బీర్పూర్ మండలం నర్సింహులపల్లి గ్రామంలో యాదవ సంఘం లో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడబిడ్డలకు అందజేసే బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి,గ్రామానికి చెందిన కెసిఆర్ స్పోర్ట్స్ కిట్లను క్రీడాకాలకు అందజేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. అనంతరం సారంగాపూర్ మండల కేంద్రంలో రైతు వేదికలో బతుకమ్మ చీరలు పంపిణీ చేసి క్రీడాకారులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ అందజేసిన ఎమ్మెల్యే. బతుకమ్మ కుంట వద్ద 3.5 లక్షల తో బతుకమ్మ ఘాట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిదులు, నాయకులు, ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం స్పోర్ట్స్ కిట్, బతుకమ్మ చీరలు పంపిణీ

**పాల్గొన్న జెడ్పిటిసి రవీందర్, ఎంపీపీ అనిత రమేష్ యాదవ్**





**భీమదేవరపల్లి అక్టోబర్ 05 (ప్రజామంటలు):** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం భీమదేవరపల్లి జెడ్పిటిసి వంగ రవీందర్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్‌తో కలిసి సీఎం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్, బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో పంపి ణీ చేసే చీరలు నేతన్నలకు ఉపాధి కల్పించడంతోపాటు, ఆడపడుచులకు చిరుకానుకన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో లంకపల్లి భాస్కర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు షరీఫోద్దీన్, స్థానిక ఎంపీటీసీ రమా ఆంజనేయులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళలు పాల్గొన్నారు.

## కార్మిక గర్జన వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**జనగామ అక్టోబర్ 05 (ప్రజామంటలు):** ఈనెల 8న ఏఐటీయుసీ జనగామ జిల్లా సమితి ఆధ్వర్యంలో జరుగు కార్మిక గర్జనకు సంబందించిన వాల్ పోస్టర్ జనగామ జిల్లా లింగాలఘణపురం మండల కేంద్రంలో ఎఐటియుసి జనగామ జిల్లా ఉపాధ్యక్షులు రావుల సదానందం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.... మన దేశంలో వ్యవసాయం తర్వాత రెండవ ప్రధానోపాధిగా ఉన్న భవన నిర్మాణ రంగం కార్మికుల శ్రమ, కృషి, ఎంతో ఘనమైందని, అద్భుతమైన అందమైన కట్టడాలు ప్రాజెక్టులు నిర్మాణాలు ఈ కార్మికుల శ్రమ ఫలితమే దేశములో పెరుగుతున్న ధరలు వినిమయ వస్తువులు పేదవాడికి అందే విషయములు చాలా ఇబ్బందిగా మారిందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ రంగ కార్మికుల కుటుంబ జీవన విధానం వైద్య విధానంలో కష్టాలు శ్రమను నమ్ముకుని బ్రతుకుతున్న వీరి జీవితాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉన్న సరిగా పట్టించుకోలేకపోవడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు మంగళపెల్లి జనార్దన్ మాట్లాడుతూ ఈ రంగంలో దళితులు బీసీలు ఎస్టీలు పేదవారు ప్రధానంగా స్త్రీలు వారి కుటుంబాలను నడుపుకోవడం చాలా దుర్భరంగా మారిందన్నారు. బ్రతుకుల బాగు కొరకు అనేక ఉద్యమాలు చేస్తున్నారని, పట్టణ మండల కేంద్రంలో ఉదయం గంటల వరకే లేబర్ అడ్డ వద్దకు వచ్చి నిల్చుంటున్నారని, ఆరోజు పని దొరికితే మంచిది కానీ పని దొరకకపోతే ఇంటికి కాలి చేతులతో వెళ్లాల్సి వస్తుందని అన్నారు. భవన నిర్మాణ రంగాల కార్మికుల పోరాట ఫలితంగా సంక్షేమ బోర్డు ఏర్పడింది హర్షనీయమన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన పథకాలు కొంతవరకు కుటుంబానికి ఉపయోగపడ్డా నేటి పరిస్థితులకు సరిపోవు 56 రకాల కార్మికులు ఈ పథకాల కింద వస్తున్న కార్మికునికీ పథకాలు అందే విషయంలో అనేక ఇబ్బందుల వలన కొందరికి సరిగా పథకాలు అందలేకపోతున్నాయని ఈ కార్యక్రమంలో నల్ల పెద్ద మైసయ్య, మండల అధ్యక్షులు బొట్ల రాములు, బొట్ల మహేందర్, బర్ల అంజయ్య, బెల్లంకొండ శ్రీనివాస్, సిహెచ్ నర్సయ్య, పి ప్రభాకర్, వి అనిల్, చాడ బిక్షపతి, రచ్చ దేవేందర్, ఏలూపుల యాదగిరి, నక్క భాస్కర్ పాలమాకుల నర్సయ్య, ఎదునూరి యాకయ్య, నక్క ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి కాంగ్రెస్ పార్టీల నుండి సారంగాపూర్ మండల కోనాపూర్ గ్రామానికి చెందిన 10 మంది నాయకులు మేకల మల్లయ్య, గంగాధర్, మెట్టు నరేష్, రాజు, ప్రేమ్, గంగాధర్, చంద్రమ్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. వెంట ఉన్న మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోడేటి శేఖర్ గౌడ్, వైస్ ఎంపీపీ సురేందర్, సిరిగి రాజిరెడ్డి తదితరులు

# ఇంటింటికీ కాంగ్రెస్ పథకాల ప్రచారం..



**జనగామ అక్టోబర్ 05 (ప్రజామంటలు):** టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు జనగామ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్యారంటీ ఫథకాలను విస్తృత స్థాయిలో ప్రచారం చేశారు.ఇటీవల విజయభేరి సభలో శ్రీమతి సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలను ప్రకటించిన నేపథ్యంలో జనగామ పట్టణంలోని 11 వ వార్డ్ లో పట్టణప్రధాన కార్యదర్శి నోముల రాజు 10 వ వార్డ్ లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తోట సత్యం ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళుతు కాంగ్రెస్ పార్టీ పథకాలైన గృహ లక్ష్మి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, యువ వికాసం, చేయూత 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ అవగాహనా కల్పించారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేయమని, ప్రజల ఆశీస్సులు కాంగ్రెస్ పార్టీకి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ జిల్లా మహిళా అధ్యక్షురాలు బడికే ఇందిరా, జనగామ పట్టణ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగళ కళ్యాణి, జనగామ మండల అధ్యక్షులు కొన్నె మహేందర్ రెడ్డి, జనగామ కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి నారాయణ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ మాజీ జిల్లా అధ్యక్షులు జక్కుల వేణుమాధవ్, ఓబీసీ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ చింత కింది మల్లేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ మాజీద్, ఎంపీటీసీ సలెంద్ర శ్రీనివాస్, కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు సుల్తాన్ గోవింద్ రెడ్డి, ఉపాధ్యక్షులు పిట్టల రాజేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘు ఠాకూర్, రంగు రవి, సౌద మహేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బాల్నే నరేష్ గౌడ్, ఈగం శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు వట్నాల రామకృష్ణ, సోషల్ మీడియా నియోజకవర్గ కో కన్వీనర్ ఎండీ ఫయాజ్, సోషల్ మీడియా మండల మాజీ కన్వీనర్ యాసరపు పర్శరాములు, మహేశ్వరం శ్రీనివాస్, ఊళ్లేంగుల మధు, బాను సంపత్, రాము నర్సింహులు, శ్రీను కొండా కిరణ్, శివ, పులిగిల్ల శివ చింత కింది నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలతో

**అధికార పార్టీలో గుబులు**



**జనగామ అక్టోబర్ 05 (ప్రజామంటలు):** జనగామ మండలం వడ్లకొండ,గానుగుపహాడ్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను గడప గడపకు తిరుగుతూ ప్రజలకు కర్రపత్రాల ద్వారా అందిస్తూ జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ప్రచారం చేశారు. వడ్లకొండ గ్రామంలో గౌరగల్లా యశోద తన కష్టాలు చెప్పుకోవడంతో వెంటనే స్పందించి ఆమెకు ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఇటీవల కసర్ల యాదగిరి మరణించగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం చేశారు. కొన్నెపాక శ్రీనివాస్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేసి వారి పిల్లలకు అయ్యే చదువు ఖర్చులు కూడా భరిస్తానని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి హామి ఇచ్చారు. అనంతరం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ....తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇద్దాం. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల నాయకులు లింగాల నర్సిరెడ్డి, సర్వల నర్సింగరావు ,వడ్లకొండ గ్రామ అధ్యక్షులు దండబోయిన ధర్మేంద్రర్, వడ్లకొండ గ్రామ ఉప సర్పంచ్ గాజే అనిల్, గానుగుపహాడ్ గ్రామ ఉప సర్పంచ్ రవీందర్, సేవాదళ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, యశ్వంతపూర్ గ్రామ ఎంపిటిసి బాలరాజు గౌడ్, చిర్ర సత్యనారాయణ రెడ్డి,శామీర్ పేట మాజీ ఎంపీటీసీ మహేందర్, జనగామ మున్సి పల్ మాజీ చైర్మన్ వేమళ్ళ సత్యనారాయణ రెడ్డి జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లెల్ల సిద్దారెడ్డి ఉడత రవి యాదవ్ గంగం నర్సింహరెడ్డి, ఎర్రగోల్ల పహాడ్ మాజీ సర్పంచ్ చంద్రం, మోటే శ్రీనివాస్, ఆలేటి సిద్దిరాములు, బోట్ల నర్సింగరావు, దాసరి శేఖర్, పిట్టల సతీష్ ఆకుల లక్ష్మయ్య, పారుపల్లి ప్రభాకర్ రెడ్డి, వడ్లకొండ గ్రామ వార్డు మెంబర్లు నామాల వెంకటేష్, గోరిగే,మునెందర్ ,చేనోజు నగేష్, రెడ్డబోయిన శ్రీనివాస్, గోనె శ్రీను, కన్నెబోయిన గూడెం మాజీ సర్పంచ్ లక్ష్మి,దాసరి క్రాంతి,బిర్రు సత్యనారాయణ కర్రె ఉదయ్, సుదాకని కృష్ణ, పడిగా రాజు,బైరాన్ పల్లి ఉప సర్పంచ్ భద్రప్ప యూత్ కాంగ్రెస్ నాయకులు గందమల్ల కమలాకర్ ఎనగందుల వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రకాష్ కొమ్మూరి యువసేన జనగామ మండల అధ్యక్షులు బక్క ప్రవర్దన్, కొమ్మూరి యువసేన జనగామ మండల వైస్ ప్రెసిడెంట్ గాజుల రాజు యాదవ్, అరవింద్ గౌడ్, గాను గుపహాడ్ గ్రామ నాయకులు తాటి లక్ష్మీనారాయణ, రెడ్డబోయిన శంకరయ్య, బాబు సంతోష్, సరసనగల్లా మురళి,దడిగే సంపత్,ఎదునురి సిద్దులు,గుర్రం శివాజీ, కడకంచి కరుణాకర్, రెడ్డబోయిన కొమురయ్య, శివరాత్రి రామచంద్రం, పల్లపు ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



**జగిత్యాల జిల్లా కురుమ సంఘం రెండేండ్ల పదవి కాలం పూర్తయిందని తిరిగి ఎన్నికలను నిర్వహించాలని కోరిన ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కచ్చు హరీష్. జరగబోయే ఎన్నికలలో ఎందరో ఆశావహులు పోటీచేయడానికి ఆసక్తితో ఉన్నారన్నారు.**

## నేడే మహమ్మద్ ప్రవక్త పుట్టిన మాసం జనగామలో ముషాయిరా



**జనగామ అక్టోబర్ 05 (ప్రజామంటలు):** మహమ్మద్ ప్రవక్త పుట్టిన మాసాన్ని పురస్కరించుకొని జనగామ మోమిన్ యూత్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 6న శుక్రవారం మిలాదున్నబీ తో పాటు నాట్య ముషాయిరా నిర్వహిస్తున్నట్లు కన్వీనర్, అడ్వకేట్ మహమ్మద్ జమాల్ షరీఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 6.30 గంటలకు ఏక్ మీనార్ చౌరస్తా, గిర్నిగడ్డ వద్ద నిర్వహించే కార్యక్రమంలో తొలుత మహమ్మద్ ప్రవక్త ప్రాశస్త్యాన్ని వివరించే జల్సా ఉ ంటుందని, అనంతరం ప్రముఖ కవులచే కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం రహమాన్ బీఈడీ కళాశాల కరస్పాండెంట్ ముజీబు రెహమాన్ అధ్యక్షతన జరుగుతుందని, ముఖ్య అతిథిగా సియాసత్ దినపత్రిక న్యూస్ ఎడిటర్ జనాబ్ ఆమిర్ అలీ ఖాన్, ప్రత్యేక ఆహ్వానితులుగా ముఫ్తీ మహమ్మద్ జక్రియ తో పాటు పలువురు ప్రముఖ కవులు పాల్గొంటారని జమాల్ వివరించారు.

## ఘనంగా ముగిసిన మహాత్మా జ్యోతిబా పూలే

**బాలికల జిల్లా స్థాయి క్రీడోత్సవాలు**




**జనగామ అక్టోబరు 05 (ప్రజామంటలు):** మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ గురుకుల సంక్షేమ పాఠశాల రఘునాథపల్లి కరుణాపురంలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రీడోత్సవాలు ఘనంగా ముగిసాయి. ఈ ముగింపు సమావేశానికి ప్రిన్సిపాల్ డాక్టర్ టి.గురు బ్రహ్మం అధ్యక్షత వహించగా, తెలంగాణ రాష్ట్ర బిసి కమీషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు ముఖ్య అతిథి గా హాజరై గురుకుల పాఠశాలలు కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందచేస్తుందని సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ దేవాలయాల లాగా తయారు చేస్తుందని ఎల్లప్పుడూఎంజెపి విద్యార్థులకు ఎల్లప్పుడూ బాసటగా ఉంటుందని, ప్రతిభ ఎవరి సొత్తు కాదని,కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. 18 పాఠశాలలు, 65 కళాశాలల నుండి సుమారు 870 క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లాలోని ప్రిన్సిపాల్స్ విద్యార్థుల జిజ్ఞాస కనుగుణంగా తీర్చి దిద్దుతున్నందుకు అభినందించారు. విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ లో పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆస్వాదించి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ అనిల్, అతిథులుగా ఎంజెపిటిబిసిడబ్ల్యుఆర్ఈఐఎస్ సెక్రెటరీ డాక్టర్ మల్లయ్య గట్టు, డిఐఈఓ జనగామ, బి. శ్రీనివాస్ రీజినల్ కోఆర్డినేటర్ వరంగల్, వై. మనోహర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, ఎం.అనిత జనగామ, సర్కిల్ ఇన్స్పెక్టర్ ధర్మసాగర్, కె. శ్రీధర్ రావు, ఫార్మర్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, ఎం. మల్లయ్య, వడుప్సా అధ్యక్షులు వి. జనార్ధన్, ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ పోయెట్, లైఫ్ స్కిల్స్ ట్రేనర్ రేణుకుంట్ల మురళి, డిగ్రీ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.విజయకుమార్ పాల్గొన్నారు. వక్తలు వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్ మాట్లాడుతూ.... ఆటలు శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసాన్నే గాక క్రమశిక్షణ, పట్టుదల, చదువు పట్ల ఆశక్తి ని పెంచుతుందని, ఆరోగ్యమే మహా భాగ్యమని హితవు పలికారు. జిల్లాలోని పలు పాఠశాల, కళాశాలల నుండి టీచర్స్, లెక్చరర్స్,వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనగా ఏటిపి ఆర్. మంజుల వందన సమర్పణ చేశారు.

# ప్రమోషన్లు, బదిలీలు కలిపి నిర్వహించాలి




**బదిలీ పొందిన ఉపాధ్యాయుల అందరినీ రిలీవ్ చేయాలి**

**టిపిటీఎఫ్, డిటీఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన**

**జనగామ అక్టోబర్ 05 (ప్రజామంటలు):** ఉపాధ్యాయులకు ప్రమోషన్లు నిర్వహించకుండా కేవలం బదిలీలు నిర్వహించడం సరైనది కాదని ప్రమోషన్లు, బదిలీలు కలిపి నిర్వహించాలని టిపిటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమోషన్లు, బదిలీలు కలిపి నిర్వహించాలని, బదిలీ పొందిన ఉపాధ్యాయులు అందరినీ రిలీవ్ చేయాలని, 18 శాతం ఐ.ఆర్. కల్పించాలనే డిమాండ్స్ తో టిపిటీఎఫ్, డిటీఎఫ్ ఆధ్వర్యంలో జనగామ కలెక్టర్ కార్యాల యం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా డి. శ్రీనివాస్ మాట్లాడుతూ.... బదిలీలు ప్రమోషన్ల విషయంలో అధికారులు పూటకో మాట్లాడుతూ.... గందరగోళం చేస్తున్నారని అన్నారు. న్యాయ పరమైన వివాదాలు పరిష్కరించి పీజీ హెచ్ ఎమ్ ప్రమోషన్లు, స్కూల్ అసిస్టెంట్ బదిలీల తర్వాత స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్స్, అనంతరం యస్ జి టి సమాన క్యాడర్ బదిలీలు చేయాలని అన్నారు. దానితో పాటు బదిలీ పొందిన వారందరినీ వెంటనే రిలీవ్ చేసి కొత్త పాఠశాలలో చేర్చుకుని ఏర్పడిన ఖాళీలలో డీఎస్సీ నియామకాలు అయ్యే వరకు తాత్కాలికంగా విద్యా వాలంటీర్లకు నియమించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. లక్ష్మయ్య, ఎన్.ఎన్.రాజు, డిటీఎఫ్ జిల్లా నాయకులు బి. చొక్కయ్యలు మాట్లా డుతూ.... రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కేవలం 5 శాతం ఐ ఆర్ ప్రకటిస్తూ పి ఆర్ సి కమిటీ నియమించడం సరైనది కాదని, పెరిగిన ధరలకు అనుగుణంగా 18శాతం ఐ ఆర్ ప్రకటిం చాలని, పెండింగ్ లో ఉన్న మూడు డిఎ లను వెంటనే ప్రకటించాలని, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో టిపిటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ యాద గిరి, డిటీఎఫ్ జిల్లా బాధ్యులు యాదయ్య, అఫ్సర్ , టిపిటీఎఫ్ జిల్లా బాధ్యులు యం.డి. అంకుషావలి, బి.వెంకన్న, సత్యనారాయణ రెడ్డి, వై.వజ్రయ్య, కే.శ్రీరామ్, కనకయ్య జిల్లా బాధ్యులు ఎ.రాజారెడ్డి, యం. గణేష్, కే.రాజయ్య, నాగభూషణం, శివ కుమార్, లక్ష్మణ్ .జి, వరప్రసాద్, శ్రీనివాస్, నాయకులు బి. ప్రవీణ్, మారుతి ప్రసాద్, సత్తిరెడ్డి, కుద్దుస్, సీతారాం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAG-TIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com